# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | మంగళవారం, 21 - మే - 2024 | సంపుటి : 16 | సంచిక : 309 | పేజీలు 06 | వెల : 6/-


# నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం..



- ప్రతిగింజా కొంటాం
- వచ్చే సీజన్ నుంచి సన్న వడ్లకే రూ. 500 బోనస్
- అకాల వర్షాలతో పంట నష్టంపై నివేదికకు ఆదేశం
- రూ.600 కోట్లతో ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ
- అమ్మ ఆదర్శ పాఠశాలలపై మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు
- జూన్ 2న ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు.. ముఖ్య అతిథిగా సోనియా గాంధీ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అకాల వర్షాలతో తడిసిన ధాన్యానికి కూడా మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామనీ, దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంది. వచ్చే సీజన్ నుంచి సన్న వడ్లకు రూ.500 బోనస్ చెల్లించాలని నిర్ణయించారు. వర్షాలతో జరిగిన పంట నష్టంపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి నివేదిక అందించాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. వారిచ్చే రిపోర్ట్ ఆధారంగా రైతులకు పరిహారం అందించాలని నిర్ణయించారు. సోమవారంనాడిక్కడి బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర ఎన్నికల సంఘం షరతులతో కూడిన అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. సమావేశం పూర్తయిన అనంతరం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీడియాకు వివరాలు వెల్లడించారు. క్యాబినెట్ సమావేశంపై ఈసీ విధించిన షరతుల మేరకే నిర్దేశించిన అంశాలను మంత్రివర్గంలో చర్చించామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్లు పూర్తవుతున్న నేపథ్యంలో జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలనీ, భారీ బహిరంగసభ నిర్వహించి, ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీని ఆహ్వానించాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఇప్పటి వరకు 36 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను కనీస మద్దతు ధరతో సేకరించామన్నారు. రాబోయే వ్యవసాయ సీజన్‌కు సరిపడా విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచామని చెప్పారు. నకిలీ విత్తనాలను విక్రయించినా, రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విడిగా విత్తనాలు కొనుగోలు చేయకుండా కంపెనీల వద్దే కొనాలని రైతులకు సూచించారు. కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన రశీదులను పంట పూర్తయ్యేవరకు తమ వద్దే ఉంచుకునేలా వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తామని మంత్రులు వివరించారు. "గత సర్కార్ హయాంలో విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారు. నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించనున్నాం. రాబోయే కాలంలో గొప్ప మానవ వనరులను తయారు చేసేందుకు ప్రణాళికతో ముందుకు పోతున్నాం, అమ్మ పాఠశాలల కోసం మంత్రి శ్రీధర్‌బాబు నేతృత్వంలో క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ కోసం రూ.600 కోట్లు ప్రకటించాం. ఇప్పటికే అందుకు సంబంధించి రూ. 120 కోట్లు విడుదల చేశాం. రాష్ట్రంలో 5600 పాఠశాలలు మూత పడ్డాయి. వాటిని విడతల వారీగా పున: ప్రారంభిస్తాం. జూన్ 12న పాఠశాలలు ప్రారంభమయ్యేలోపు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తాం" అని మంత్రులు వెల్లడించారు. ప్రయివేట్ బడులకు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దటమే తమ సర్కార్ లక్ష్యమని పేర్కొన్నారు.

### కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ సిఫారసుల మేరకే..

నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) సిఫారసుల మేరకు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై తగు చర్యలు తీసుకోవాలని మంత్రి వర్గ సమావేశం నిర్ణయించింది. "2019 నుంచే ఈ ప్రాజెక్ట్‌లో వైఫల్యాలు మొదలయ్యాయిని ఎన్‌డీఎస్ఏ మధ్యంతర నివేదిక ఇచ్చింది. నీటిని పూర్తి స్థాయిలో కిందికి వదలాలనీ, లేకుంటే ఇతర పిల్లర్లు చెడిపోతాయని చెప్పింది. ప్రత్యామ్నాయ ప్రయత్నాలు చేసినా, మరమ్మతులు చేసినా బ్యారేజీ నిలబడుతుందని చెప్పలేమని రిపోర్ట్‌లో పేర్కొంది" అని మంత్రులు వెల్లడించారు. ఎన్‌డీఎస్ఏ సూచన మేరకు జియో ఫిజికల్, టెక్నికల్

మిగతా 4లో..

# కవిత కస్టడీ జూన్ 3వరకు పొడిగింపు

### ఈడీ దాఖలు చేసిన సప్లమెంటరీ చార్జిషీట్‌పై విచారణ

### కవిత మినహా నలుగురి పాత్రపై వాదనలకు సుప్రీం ఆసక్తి

న్యూఢిల్లీ : ఈడీ, సీబీఐ కేసుల్లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు జూన్ 3 వరకు పొడిగించింది. గతంలో విధించిన కస్టడీ సోమవారంతో ముగిసిన నేపథ్యంలో ఆమెను తీహార్ జైలు అధికారులు వర్చువల్ మోడ్‌లో కోర్టు ముందు ప్రొడ్యూస్ చేశారు. తొలుత సీబీఐ కేసులో కవిత జ్యుడీషియల్ కస్టడీపై విచారణ చేపట్టగా, ఆమె కస్టడీని పొడిగించాలని సీబీఐ తరపు న్యాయవాది పంకజ్ గుప్తా కోర్టును కోరారు. ఈ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, సీబీఐ కేసులో కవిత కస్టడీని జూన్ 3 వరకు పొడిగించింది. తరువాత ఈడీ కేసులోనూ కవిత జ్యుడీషియల్ కస్టడీపై విచారణ జరిగింది. దర్యాప్తు కీలక దశలో ఉందని కవిత కస్టడీ పొడిగించాలని ఈడీ న్యాయవాది జోహెబ్ హుస్సేన్ కోర్టును కోరారు. అలాగే కవితతో పాటు మరో నలుగురిపై దాఖలు చేసిన సప్లమెంటరీ చార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ వాదనలపై వర్చువల్ మోడ్‌లో కవిత న్యాయవాది నితేశ్ రాణా అభ్యంతరం తెలిపారు. చార్జిషీట్ దాఖలు చేసిన తరువాత కస్టడీ అవసరం లేదని, కవితను విడుదల చేయాలని కోరారు. చార్జిషీట్ దాఖలు చేసినంత మాత్రాన బెయిల్ ఇవ్వాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు ఇచ్చిన పలు తీర్పులను ఈడీ ప్రస్తావించింది. ఇరువైపు వాదనలు విన్న స్పెషల్ జడ్జ్, ఈడీ కేసులోనూ కవిత జ్యుడీషియల్ కస్టడీని జూన్ 3కు పొడిగిస్తున్నట్లు వెల్లడించారు. తిరిగి జూన్ 3న కవితను వర్చువల్ మోడ్‌లో కోర్టు ముందు హాజరుపరచాలని జైలు అధికారులను ఆదేశించారు. మరోవైపు సీబీఐ అక్రమ అరెస్ట్, ఈడీ, సీబీఐ కేసుల్లో బెయిల్ మంజూరు కోరుతూ కవిత దాఖలు చేసిన పిటిషన్లపై ఈనెల 24న ఢిల్లీ హైకోర్టు విచారణ జరపనుంది.

### ఈడీ దాఖలు చేసిన సప్లమెంటరీ చార్జిషీట్‌పై విచారణ

ఢిల్లీ లిక్కర్ స్కాం వ్యవహారంలో కరెన్సీ నోట్ల సీరియల్ నెంబర్లను హవాలా రూపంలో డబ్బులు మళ్లించేందుకు టోకెన్‌గా వాడారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆరోపించింది. తద్వారా పెద్ద మొత్తంలో డబ్బులను అక్రమంగా తరలించారని పేర్కొంది. లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కవితతో పాటు మరో నలుగురిపై ఈ నెల 10న దాఖలు చేసిన సప్లమెంటరీ చార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకునే అంశంపై సోమవారం రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరిపింది. ఈ సందర్భంగా కోర్టుకు సమర్పించిన చార్జిషీట్‌లో



ఐదుగురు నిందితుల పాత్రలపై ఆధారాలతో సహా వివరాలను పొందుపరిచినట్లు ఈడీ తరపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎన్‌కె మట్ట, అడ్వకేట్ జోహెబ్ హుస్సేన్ కోర్టుకు నివేదించారు. ఐదుగురు నిందితుల్లో కవిత, ఆప్ గోవా ప్రచారాన్ని నిర్వహించిన ముగ్గురు ఉద్యోగులు (చారియట్ ప్రొడక్షన్స్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్) దామోదర్ శర్మ, ప్రిన్స్ కుమార్, చన్ ప్రీత్ సింగ్, ఇండియా ఎహెడ్ న్యూస్ ఛానల్ మాజీ ఉద్యోగి అరవింద్ సింగ్ సమగ్ర వివరాలు పొందుపరిచింది. ఒక్కొక్క నిందితుడికి సంబంధించి ప్రత్యేకంగా వివరాలు జోడించినట్లు వివరించింది. అయితే తొలుత కవిత పాత్రపై వాదనలు వినిపించేందుకు ఈడీ సిద్ధం కాగా,

మిగతా 6లో..

# రేవ్ పార్టీ భగ్నం..

### నేను హైదరాబాద్‌లోని మా ఇంట్లోనే ఉన్నాను : టాలీవుడ్ నటుడు శ్రీకాంత్

### నాకు ఎలాంటి సంబంధం లేదు : సినీ నటి హేమ

### నా పేరు రావడం వెనుక కుట్ర దాగుందన్న మంత్రి కాకాణి

### రేవ్‌పార్టీలో ట్విస్ట్.. హేమ పార్టీలోనే ఉందంటూ పోలీసుల ప్రకటన..!



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బెంగళూరు లో ఓ రేవ్ పార్టీని అక్కడి సెంట్రల్ క్రైమ్ బ్రాం చ్ భగ్నం చేశారు. నగరంలోని ఎలక్ట్రానిక్ సిటీ సమీపంలోని ఓ ఫాంహౌస్‌లో ఈ పార్టీ జరిగింది. స్థానిక జీఆర్ ఫామ్ హౌస్‌లో హైదరా బాద్‌కు చెందిన వాసు అనే వ్యక్తి బర్త్ డే పార్టీ పేరుతో పెద్ద ఎత్తున రేవ్ పార్టీని నిర్వహించినట్లుగా బెంగళూరు సిసిబికి సమాచారం అందడంతో వారు ఆకస్మిక దాడులు చేశారు. ఈ రే వ్ పార్టీలో భారీగా లిక్కర్ తో పాటుగా పెద్ద ఎ త్తున డ్రగ్స్ కూడా యువతీ, యువకులు తీసుకున్నట్లు తెలుస్తోంది. జీఆర్ ఫామ్‌హౌస్ అనేది హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వ్యక్తికి చెందినదిగా పోలీసులు గుర్తించారు. గోపాల్ రెడ్డికి చెందినదని పోలీసుల విచారణలో వెల్లడైంది.. రేవ్ పార్టీలో పోలీసులు మాదక ద్రవ్యాలను భారీగా గుర్తించారు. ఈ పార్టీలో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు చెందిన వారే అధికంగా ఉన్నట్లు బెంగుళూరు పోలీసులు గుర్తించారు. రేవ్ పార్టీలో తెలుగు సినీ పరి శ్రమకు చెందిన వారు కూడా ఉన్నారని తెలిసింది. ఈ రేవ్ పార్టీలో వైసిపి ఎంఎల్ఎ కాకాణి గోవర్ధన్ పేరుతో పాస్ ఉన్న కారు కూడా గుర్తిం చినట్లు తెలిసింది. 17 గ్రాముల ఎండిఎంఎ పిల్స్, కొకైన్‌తో పాటు మెర్సిడెస్ బెంజ్, ఆడి, జాగ్వార్ సహా 15 ఖరీదైన కార్లు స్వాధీనం చేసు కున్నారు. మొత్తం ఐదుగురిని సిసిబి అదుపులోకి తీసుకుంది. అయితే, సినీ నటి హేమ కూడా ఈ పార్టీలో పాల్గొన్నట్లుగా వదంతులు వచ్చాయి. దీనిపై ఆమె స్పష్టత ఇచ్చారు. ఈ రేవ్ పార్టీలో దాదాపు 71 మంది యువకులు, 30 మంది వరకూ యువతులు పాల్గొన్నట్లు తెలిసింది. వారందరినీ అదుపులోకి తీసుకొని డ్రగ్స్ సేకరించిన వారిని గుర్తించడం కోసం మెడికల్ టెస్టులు చేయించారు. ఈ రేవ్ పార్టీ కోసం హైదరాబాద్ నుంచి విమానంలో వచ్చి మరీ పలువురు హాజరైనట్లు తెలిసింది.

### నేను హైదరాబాద్‌లోని మా ఇంట్లోనే ఉన్నాను : టాలీవుడ్ నటుడు శ్రీకాంత్

'నేను హైద్రాబాద్‌లోని మా ఇంట్లోనే ఉన్నాను. బెంగుళూరు రేవ్ పార్టీకి నేను వెళ్లినట్లు పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఫోన్ కాల్స్ వచ్చాయి. వీడియో క్లిప్స్ చూశాను. కొంతమంది మీడియా మిత్రులు నాకు ఫోన్ చేసి క్లారిటీ తీసుకోవడంతో నాకు సంబంధించిన వార్తలను వారు రాయలేదు. కొన్నింటిలో నేను బెంగుళూరులోని రేవ్ పార్టీకి వెళ్లానని వార్తలు వచ్చాయి. ఆ న్యూస్ చూసి నాతో సహా మా కుటుంబ సభ్యులందరూ నవ్వుకున్నాం.. మొన్నేమో నా భార్యతో నాకు విడాకులు ఇప్పించేశారు. ఇప్పుడేమో రేవ్ పార్టీకెళ్లానని అన్నారు. వార్తలు రాసిన వాళ్లు తొందరపడటంలో తప్పులేదనిపించింది. ఎందుకంటే రేవ్ పార్టీలో దొరికిన అతనెవరో కానీ, కొంచెం నాలాగే ఉన్నాడు. అతడికి కాస్త గడ్డం ఉంది. ముఖం కవర్ చేసుకున్నాడు. నేనే షాకయ్యాను. దయచేసి ఎవ్వరూ నమ్మొద్దు. ఎందుకంటే రేవ్ పార్టీలకు, పబ్స్‌కు వెళ్లే వ్యక్తిని కాను నేను. ఎప్పుడైనా బర్త్‌డే పార్టీలకు వెళ్లినా కొంత సేపు అక్కడి ఉండి వచ్చేస్తానంతే. రేవ్ పార్టీ ఎలా ఉంటుందో కూడా నాకు తెలియదు. మీడియా మిత్రులు సహా ఎవరూ నమ్మొద్దు. విషయం తెలుసుకోకుండా.. రేవ్ పార్టీలో పట్టుబడ్డ శ్రీకాంత్ అంటూ థంబ్ నెయిల్స్ పెట్టేసి రాసేస్తున్నారు. నాలాగా ఉన్నాడనే మీరు పొరబడి ఉంటారని నేను అనుకుంటున్నాను. నేను ఇంట్లోనే ఉన్నాను. దయచేసి తప్పుడు కథనాలను నమ్మొద్దు' అంటూ టాలీవుడ్ నటుడు శ్రీకాంత్ పేర్కొన్నారు.

### నాకు ఎలాంటి సంబంధం లేదు : సినీ నటి హేమ

మరోవైపు ఈ పార్టీలో తెలుగు సినీనటి హేమ కూడా పాల్గొన్నారనే వదంతులు వినిపించాయి.

మిగతా 6లో..

# ఈసెట్‌లో 95.86 శాతం ఉత్తీర్ణత

### జులై రెండోవారంలో ప్రవేశాల కౌన్సెలింగ్ షెడ్యూల్

### ఫలితాలు విడుదల చేసిన లింబాద్రి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో బీటెక్, బీఈ, బీ ఫార్మసీ, బీఎస్సీ మ్యాథమెటిక్స్ కోర్సుల్లో రెండో ఏడాదికి లాటరల్ ఎంట్రీ ద్వారా 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశాల కోసం నిర్వహించిన ఈసెట్ ఫలితాలను హైదరాబాద్‌లో సోమవారం ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి విడుదల చేశారు. ఈసెట్‌కు 24,272 మంది దరఖాస్తు చేయగా, 23,330 మంది పరీక్ష రాశారు. వారిలో 22,365 (95.86 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో అబ్బాయిలు 16,293 మంది దరఖాస్తు చేస్తే, 15,643 మంది పరీక్షలకు హాజరయ్యారు. వారిలో 14,892 (95.20 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. 7,979 మంది అమ్మాయిలు దరఖాస్తు చేయగా, 7,687 మంది పరీక్ష రాశారు. వారిలో 7,473 (97.22 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. ఈసెట్‌లో అబ్బాయిల కంటే అమ్మాయిలు 2.02 శాతం మంది అధికంగా ఉత్తీర్ణత పొందారు. 11 కోర్సులకు ఈసెట్ రాతపరీక్ష నిర్వహించారు.



అత్యధికంగా ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ) విభాగానికి 6,197 మంది దరఖాస్తు చేయగా, 6,002 మంది పరీక్ష రాశారు. వారిలో 5,892 (98.17 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (ఈఈఈ) విభాగానికి 5,616 మంది దరఖాస్తు చేస్తే, 5,407 మంది పరీక్షకు హాజరయ్యారు. వారిలో 4,889 (90.42 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ)కి 4,302 మంది దరఖాస్తు చేస్తే, 4,131 మంది పరీక్ష రాశారు.

మిగతా 6లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
21-05-2024


## వారణాసిలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ ప్రచారం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

వారణాసి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి మోదీకి మద్దతుగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా వారణాసిలోని 90వ డివిజన్ 271 బూత్ లో ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ధన్పాల్ మాట్లాడుతు మన దేశమే కాకుండా ప్రపంచ దేశాలు సైతం నరేంద్ర మోదీ నాయకత్వంలో ముందుకు పోవాలని కోరుకుంటున్నాయని అన్నారు. భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో విశ్వగురువుగా నెలబెట్టాలనే సంకల్పం మోదీ తోనే సాధ్యం అవుతుందని,మోదీ మూడోసారి అధికారంలోకి వస్తే దేశం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని,భారతదేశం ఇప్పటికే ఆర్థిక, సాంకేతిక,రక్షణ రంగాలలో సాటిలేని దేశంగా ఎదుగుతుందని ఆయన అన్నారు. దేశాన్నే తన కుటుంబ సభ్యులుగా భావించే మోదీకి మద్దతుగా మనమందరం నిలబడాల్సిన సమయం వచ్చిందని, తను కూడా మోదీ గెలుపు కోసం పని చేయడం పూర్వజన్మ సుకృతం అని సంతోషం వ్యక్తం చేశారు.వారణాసిలో ఉన్న తెలుగు వారు అందరు మోదీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో విక్రమ్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్, గజానంద్ జోషి, మహేష్ పాల్గొన్నారు.

## రైతాంగానికి సకాలంలో విత్తనాలు అందించాలి....

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్




రైతంగానికి సకాలంలో విత్తనాలు అందించాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం బోధన్ మండల అధ్యక్షులు పడాల శంకర్ డిమాండ్ చేశారు. 2024 ఖరీఫ్ సీజన్ లో రైతాంగానికి విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు సకాలంలో అందించి, ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి, నూతన రుణాలను అందించే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సోమవారం బోధన్ పట్టణ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ గంగాధర్ కు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు పడాల శంకర్ మాట్లాడుతూ 2024 ఖరీఫ్ సీజన్లో వ్యవసాయ పనులు చేయుటకు రైతాంగం సిద్ధమవుతున్నారని, ప్రభుత్వం రైతాంగానికి అవసరమైన అన్ని రకాల విత్తనాలు కాకుండా కేవలం జనుము, జీలుగు విత్తనాలను మాత్రమే పంపిణీకి సిద్ధం చేసిందని దుయ్యబట్టారు. వీటితోపాటు అన్ని రకాల విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు వ్యవసాయ ఉత్పత్తి సాధనాలు, మినీ ట్రాక్టర్ 50 శాతం సబ్సిడీతో ఇవ్వాలని అన్నారు. దళిత, గిరిజన, చిన్న, సన్న కారు రైతులకు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశంలో అనేక దశాబ్దాల కాలం సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లు, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు 40 శాతంకు పైగా సబ్సిడీతో ఇచ్చారని, కానీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని నాశనం చేయటానికి ఉన్న సబ్సిడీలను రద్దు చేశాయని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సర్వరోగ నివారిణి లాగా రైతు బందును చూపించి రైతులను మోసం చేసిందన్నారు. కేవలం బ్యాంకు అప్పులు తీసుకున్న రైతులకు మాత్రమే పంటల బీమా పథకాన్ని వర్తింపజేశారని, కేంద్ర ప్రభుత్వం పసల్ భీమా అందరికీ అని కొందరికి మాత్రమే వర్తింపజేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ విధంగా కాకుండా క్షేత్రస్థాయిలో సర్వే చేసి బ్యాంకు రుణాలతో సంబంధం లేకుండా పంటల భీమా పథకాన్ని అమలు చేసి, ప్రభుత్వమే ప్రీమియం చెల్లించాలని కోరారు. గత రెండు సంవత్సరాల నుండి వడగండ్ల వర్షంతో నష్టపోతున్న రైతులకు గత ప్రభుత్వం ఇస్తానన్న పదివేల రూపాయలు ఇవ్వలేదని ప్రస్తుతం నష్టపోయిన అన్ని పంటలకు ఎకరాకు 25 వేలు చొప్పున నష్ట పరిహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం బోధన్ మండల ప్రధాన కార్యదర్శి సుల్తాన్ సాయిలు, మండల కార్యదర్శి సీతారాం, నాయకులు గంగయ్య, పి.పోశెట్టి, డి.పోశెట్టి, రాములు, సిహెచ్.పోశెట్టి, గంగారాం, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్లు పెంచాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

### ఒబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిది మాదాసు స్వామి యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిజంగా బీసీల సంక్షేమంపై చిత్తశుద్ధి ఉంటే బిసి రిజర్వేషన్ల తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని, కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా బీసీ రిజర్వేషన్లు 20 శాతం నుంచి 42 శాతానికి పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్ డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీల వరహాలు ఈ హామీని కూడా పక్కన పెడితే భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడుతుందని, కొత్తగా మరో 50 బీసీ కులాల కార్పొరేషన్ల ఏర్పాటుతో పాటు ప్రస్తుతం ఉన్న 11 బిసి ఫెడరేషన్ లను కార్పొరేషన్లుగా మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీలకు న్యాయం జరగని పక్షంలో ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఉద్యమాన్ని చేపడుతుందని హెచ్చరించారు.

## గోసంగి సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా గంధం రాజేష్...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

గోసంగి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా గంధం రాజేష్, ప్రధాన కార్యదర్శిగా సంకు పోచయ్య లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్ లో గల గోసంగి సంఘ భవనంలో రాష్ట్ర కమిటీ ఎన్నిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్సి 57ఉపకులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు నిరగొండ బుచ్చన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు హామీ ఇచ్చిందని, కార్పొరేషన్ ఏర్పాటు తోనే ఉపకులాల భవిష్యత్ ఆధారపడి ఉందని అన్నారు.రాష్ట్రంలో గోసంగీలు అత్యంత వెనుకబడి ఉన్నారని వారి అభివృద్ధికి రాష్ట్ర సంఘం కృషి చేయాలని కోరారు.అనంతరం రాష్ట్ర గోసంగి సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గోసంగి సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణానికి చెందిన గంధం రాజేష్, ఉపాధ్యక్షులుగా కొండపల్లి గంగాధర్ (హైదరాబాద్), కళ్ళేం సత్యం (కామారెడ్డి), ధర్మపురి (నిర్మల్), ప్రధాన కార్యదర్శిగా సంకు పోచయ్య(కామారెడ్డి),కోశాధికారిగా ఈర్నల వెంకట రమణ(నిజామాబాద్),సహాయ కార్యదర్శులుగా కళ్లెం రాజేశ్వర్(వరంగల్),కడమంచి హన్మాండ్లు(కామారెడ్డి), సాంస్కృతిక కార్యదర్శులుగా జి.రాములు(జగిత్యాల), కొలి శివకాంత్ (కామారెడ్డి), కార్యనిర్వాహణ కార్యదర్శిగా మల్లయ్య (మేడ్చల్), పోశెట్టి (జగిత్యాల), ముఖ్య సలహాదారులుగా గంధం బుద్ధిరాజు, నిరగొండ బుచ్చన్న సలహాదారులుగా పస్తం పరుశురాం, రాసరి పెంటన్న, బి.విద్యానంద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా సదుల వీరేషం, ఇప్ప సుదర్శన్, కొదండం క్రాంతి, జాదు ధర్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్, జగిత్యాల, కామారెడ్డి, మేడ్చల్, నిర్మల్ జిల్లాల గోసంగి నాయకులు హాజరయ్యారు.

## పద్మశాలిలు అన్ని రంగాల్లో రాణించాలి

### ఇంటర్మీడియట్, ఎస్ఎస్సి మెరిట్ విద్యార్థుల సన్మాన కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు దత్తాద్రి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పద్మశాలిలు అన్ని రంగాల్లో రాణించాలని కొండా లక్ష్మణ్ బాపూజీ పద్మశాలి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పెంటం దత్తాద్రి అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ పద్మశాలి అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని బాస్వా గార్డెన్ లో పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన పద్మశాలి విద్యార్థిని, విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలిలు ఉన్నత స్థాయికి ఎదగడానికి ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకే ఈ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి వారి తల్లి దండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి అభివృద్ధి కమిటి సలహా దారులు సత్యపాల్, భీమర్తి రవి, సురేందర్, టీచర్స్ కమిటీ అధ్యక్షుడు సచ్చితా నంద్ తదితరులు పాల్గన్నారు.

## వినియోగదారులు మోసపోకుండా చూడాల్సిన బాధ్యత తూనికలు కొలతల శాఖదే

### వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



మార్కెట్లో లభించే ప్రతి వస్తువు వినియోగదారుడు మోసపోకుండా చూడాల్సిన బాధ్యత తూనికలు కొలతల శాఖ దేనని వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి సూచించారు. తూనికలు కొలతల వారోత్సవాలను పురస్కరించుకొని నిజామాబాద్ వీక్లీ బజార్ మార్కెట్ లో ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో లీగల్ మెట్రాలజీ రూల్స్ 2011 పై చైతన్య కార్యక్రమం జరిగింది. ఈ నెల 20 నుంచి జూన్ 3 వరకు 15 రోజుల పాటు నిర్వహించే అవగాహన కార్యక్రమాలకు సంబంధించిన వాల్ పోస్టర్ల ఆవిష్కరణ, అవగాహన కార్యక్రమాలు ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., తూనికలు కొలతల శాఖ కేవలం కూరగాయల మార్కెట్లు, చేపల మార్కెట్లలో తనిఖీ లకే పరిమితం కాదని అన్నారు. లీగల్ మెట్రాలజీ చట్టం 2009 రూల్స్ 2011 ప్రకారం వినియోగదారులు నిత్య జీవితంలో వినియోగిస్తున్న టీ, కాఫీ పౌడర్ లు మొదలుకొని పాల పౌడర్లు, బిస్కెట్ లు, సూప్ లు, వంటనూనె లు, బియ్యం బస్తాలు, ఉప్పు, సబ్బులు, కూల్ డ్రింక్స్, సిమెంట్ బస్తాలు, వాల్ పేయింట్స్ బహిరంగ మార్కెట్లో ప్రతీ వస్తువు పై పూర్తి సమాచారం వినియోగదారులకు అర్థమయ్యే భాషలో ఉండేలా తనిఖీలు నిర్వహించే భాధ్యత తూనికలు కొలతల శాఖదేనని తెలిపారు. పెట్రోల్ బంక్ లు, వే బిడ్జీలు, భూమి సర్వే లు, డాక్టర్ లు ఉపయోగించే ధర్మా మీటర్ లు, బిపి మిషన్లు, బార్ షాపుల్లో పెగ్ కొలతల్లో వినియోగదారులు మోసపోకుండా చూడాల్సిన బాధ్యత తూనికలు కొలతల శాఖదేనని సాంబరాజు చక్రపాణి గుర్తు చేశారు.

బంగారు ఆభరణాల వర్తకులు ఇచ్చిన బిల్లులో నాణ్యతకు సంబంధించిన వివరాలు లేకపోతే రూ.25,000/- జరిమానా విధించే అధికారం లీగల్ మెట్రాలజీకి ఉన్నదనీ, వినియోగదారులు చైతన్య వంతులు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇందూర్ వినియోగదా రుల సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పెందోట అనిల్ కుమార్, సందు ప్రవీణ్ లు మాట్లాడుతూ.., నిజామాబాద్ జిల్లాలో విక్రయాలు జరుగుతున్న వంటనూనెల ప్యాకింగ్ లు నిబంధనలకు విరుద్ధంగా, వినియోగదారులను మోసగించే విదంగా ఉన్నాయని, బంగారు వెండి ఆభరణాలు అమ్మకం దారులు పక్కా రశీదులు ఇవ్వడం లేదన్నారు. లీగల్ మెట్రాలజీ అధికారులు సత్వరమే స్పందించి చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా వినియోగదారుల సంఘాలతో కలిసి ముమ్మరంగా చైతన్య సదస్సులు నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షుడు వి. యన్. వర్మ ఆధ్వర్యంలో తూనికలు కొలతలు, లీగల్ మెట్రాలజీ రూల్స్ 2011 సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు.

## ధరణి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి

### ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను క్లియర్ చేయాలి

### తాసిల్దార్లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి

సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు, ధాన్యం కొనుగోలు కేంద్రాల సమగ్ర నివేదికలు తయారు చేయడం, ధరణి పెండింగ్ దరఖాస్తులు, ప్రజావాణి పెండింగ్ సమస్యలపై సంబంధిత తాసిల్దారులతో కలెక్టర్ సమీక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో ధాన్యం జిల్లాలో ఇప్పటివరకు ఎగుమతి, దిగుమతి కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యం సంబంధిత వివరాలపై సమగ్ర నివేదికలు తయారు చేయాలని జిల్లాలో ప్రజావాణి దరఖాస్తులు తాసిల్దారుల స్థాయిలో ఆన్లైన్ లాగిన్ పాస్వర్డ్ ఇవ్వడం జరిగిందని ప్రజలు అందించిన పెండింగ్ దరఖాస్తులను తీసుకున్న చర్యలపై ఆన్లైన్లో క్లియర్ చేయాలి అన్నారు. జటిలమైన సమస్యలపై అవసరం అయితే క్షేత్రస్థాయిలో పర్యటన చేసి నివృత్తి చేయాలన్నారు. ప్రజావాణి సమస్యల జూన్ 07 తారీఖు వరకు పరిష్కరించాలని చెప్పారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు ఆర్డీవో మెదక్ రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో శ్రీనివాసులు సంబంధిత తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు

## భువనగిరి ఖీల్లా మీద రెపరెపలాడబోతున్న కాంగ్రెస్ జెండా

### రాజగోపాల్ రెడ్డి వీరాభిమాని టంగుటూరి వెంకటేష్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలుపిన సంస్థాన్ నారాయణపురం మండలం గుడ్డిమల్కాపురం కాంగ్రెస్ పార్టీ రాజగోపాల్ రెడ్డి వీరాభిమాని టంగుటూరి వెంకటేష్ గౌడ్.ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధికి ప్రజలు ఆకర్షితులై భువనగిరి నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించి భారతదేశంలో ఏర్పడబోయే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటు లో భాగస్వాములుగా ఉండాలనీ ఒక సంకల్పంతో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఆశీర్వదిస్తున్నారు.అలాగే భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయాన్ని ఎవరు ఆపలేరని ఆయన విజయం సాధించబోతున్నారని ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నా భర్త రెండో పెళ్లి చేసుకున్నాడు..

### మొదటి భార్య జిల్లా ఎస్పీకి ఫిర్యాదు

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి



మెదక్ జిల్లా శివంపేట మండలం భీమ్లా తాండకు చెందిన తన భర్త సంతోష్ తనకు తెలియకుండా మరో పెళ్లి చేసుకున్నాడని భార్య శిరీష మెదక్ ప్రజావాణిలో ఎస్పీ బాలస్వామి కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2021 లో తనకు వివాహం జరగగా ఒక బాబు పుట్టినట్టుగా పేర్కొంది. నేను గత కొన్ని రోజులుగాఅనారోగ్యం కారణంగా తాను తల్లి గారి ఇంటి వద్ద ఉండగా మార్చ్ నెలలో సంతోష్మరో మహిళను పెళ్లి చేసుకున్నట్టు ఫిర్యాదులో పేర్కొంది. ఈ విషయంపై స్పందించిన ఎస్పీ బాలస్వామి ఈ సంఘటనపై విచారించాలనిశివంపేట ఎస్సైనీ ఆదేశించారు.

## ఇన్సురెన్స్ డబ్బుల కోసం చంపేస్తారట..!

### జిల్లా ఎస్పీకి బాధితుడు ఫిర్యాదు



టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లా హవేలీఘనపూర్ మండలం ఔరంగాబాద్ గ్రామానికి చెందిన చల్ల రాజు అనే వ్యక్తి గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్నాడు.అయితేతనకు సంబంధించిన ఇన్సూరెన్స్ డబ్బుల కోసం భార్య,కుమారుడు,తనను చంపేస్తామని బెదిరిస్తున్నాడని ప్రజావాణిలో మెదక్ ఎస్పీ డాక్టర్ బి.బాలస్వామికి చల్ల రాజు ఫిర్యాదు చేశారు.ఈ విషయం పట్ల వెంటనే స్పందించిన ఎస్పీ బాలస్వామి,భార్య,కుమారునికి,కౌన్సిలింగ్ నిర్వహించడంతోపాటు, చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు,ఈ కేసు విషయం హవేలి ఘనపూర్ మండలంలో గల స్థానిక ఎస్సైకి ఈ విషయంపై తగు చర్యలు తీసుకోవాలని ఎస్పీ బాలస్వామి సూచనలు చేశారు.

TIMES OF VARTHA (21-05-24)fF_times of varha main (13-2).qxd 5/21/2024 6:02 AM Page 3



# కొనుగోలు కేంద్రాల సమస్యలపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష



## మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి భారతి హొళికేరి

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి

రైతులకు ఇబ్బందులేకుండా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించి ఎగుమతి,దిగుమతి, మిల్లింగ్ స్టోరేజ్ కెపాసిటీ సమస్యలపై సంబంధిత విషయాలను పరిష్కరించే విధంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి భారతి హొళీ కేరి అధికారులను ఆదేశించారు సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో సివిల్ సప్లై ఆధ్వర్యంలో దాన్యం కొనుగోలు కేంద్రాల సమస్యలు, రవాణా ఇబ్బందులు, మిల్లర్స్ కెపాసిటీ, సీ.ఎం.ఆర్ జిల్లాలో అమలు తీరు సంబంధిత విషయాలపై మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, నరసాపూర్ ఆర్డిఓ శ్రీనివాస్, తూప్రాన్ ఆర్డిఓ జయచంద్రారెడ్డి, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, డీఏవో గోవింద్, డిసిఒ కరుణ, సంబంధిత పౌరసరఫరాల శాఖ అధికారులు తాసిల్దారులతో ప్రత్యేక అధికారి భారతీ హొళికేరి సమీక్షించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల సమస్యలను అధిగమించి కొనుగోలు చేసిన ధాన్యాన్ని సమయానికి రవాణా చేసి రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, చర్యలు తీసుకోవాలన్నారు, జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎగుమతి చేసుకోవడానికి మిల్లింగ్ కెపాసిటీ సరి చూసుకోవాలని లేని పక్షంలో, సిద్దిపేట, మెహబూబ్ నగర్ జిల్లాల మిల్స్ కు ధాన్యాన్ని ఎగుమతి చేయాలని చెప్పారు. రైతులు ఎవరు అధైర్య పడవద్దు అని చెప్పారు. పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తామని చెప్పారు ఇందుకుగాను క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాల ప్రతికూల అంశాలను ఎప్పటికప్పుడు ఆర్డీవోలు తాసిల్దారులు పర్యవేక్షించాలన్నారు ప్రస్తుతం జిల్లాలో 321 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు దగ్గర నుంచి ధాన్యం సేకరించినట్లు చెప్పారు రైతులకు కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలతో తీసుకురావాలని అవగాహన కల్పిస్తూ , నాణ్యతతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు వివరించారు వాతావరణ అసమతుల్యత కారణంగా వర్షాల ప్రభావంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా టార్పలిన్స్ తో కప్పి రక్షించుకునే విధంగా రైతులకు చర్యలు చేపట్టామన్నారు. కొన్ని కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ మిల్స్ కు తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. దాన్యం దిగుమతికి లారీల కొరత లేకుండా చూడాలని ఎగుమతి చేసిన ధాన్యాన్ని పెండింగ్ లేకుండా దిగుమతి చేసుకుని రైతులకు భరోసా కల్పించాలన్నారు కొనుగోలు కేంద్రానికి వచ్చి కాంటా పెట్టిన ధాన్యం ఎంత ఉంది, కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉంచిన ధాన్యం, ఇంకా కొనుగోలు కేంద్రాలకి రావాల్సిన ధాన్యం ఎంత ఉంది ఈ అంశాలపై స్పష్టతకు వచ్చి వీటికి సంబంధించి సమగ్ర నివేదికలు, అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు

# తడిసిన వడ్లు తరుగు లేకుండా కొనుగోలు చేస్తాం



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని అధికారులు స్పందించి కాచాపూర్ రైతులు సోమవారం రైస్ మిల్లర్ల ఓనర్లతో ఎట్టకేలకు భేటీ అయ్యారు. రైస్ మిల్ రైస్ మిల్ ఓనర్లు ప్రభుత్వ యంత్రాంగం ఈరోజు కాచాపూర్ గ్రామానికి వచ్చి రైతులకు ఇబ్బంది కలగకుండా తడిసిన ధాన్యాన్ని తరుగు లేకుండా కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శివప్రసాద్ ప్రభుత్వ డిప్యూటీ తాసిల్దార్ కిష్టయ్య,పూ ర్ణమి రైస్ మిల్ ఓనర్ శ్రీనివాస్. రైతులు సంబంధింత అధికారులు పాల్గొన్నారు. కాచాపూర్ గ్రామ రైతులు నిన్న రైస్ మిల్ ఎదుట ఆందోళన చేసిన విషయం తెలిసిందే. కాచాపూర్ గ్రామ సొసైటీ వద్ద, బస్వాపూర్ సొసైటీ వద్ద ఈరోజు రైతులు తడిసిన వడ్లు తరుగు లేకుండా కొనాలని డిమాండ్ చేశారు. గ్రామ బిజెపి అధ్యక్షుడు అనిల్ కుమార్, పూస శంకర్, కామిండ్ల రాజం, సంతోష్ రెడ్డి, అజయ్ రెడ్డి, పబ్బతిచంద్రయ్య, నరేష్, కమ్మరి నవీన చారి, రైతులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబం గుండెపోటుతో మరణించిన కుటుంబానికి ఆర్థిక సాయం

## డాక్టర్ మాజీ ఆప్షన్ సభ్యులు ఎం ఏ హకీమ్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ముస్లిం వ్యక్తి రాత్రి గుండెపోటుతో హాస్పిటలకు తీసుకెళ్లే మధ్యలో ఆయన మరణించింది, ఆయన పేరు షేక్ అనీస్, ఆయన కుటుంబానికి, ఆదివారం ఆర్థిక సాయం జల్లా పల్లి యంఏ,,



డాక్టర్ హకీమ్ కుటుంబానికి ఆర్థిక సాయం చేసి ప్రకారసాన్ని సానుభూతి తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు తన వంతు సహాయం గా 5,000,ఐదువేల రూపాయలను అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కుటుంబం నిరుపేద కుటుంబం బతుకుదెరువు కోసం కోరుట్లలో పనిచేస్తున్నారని తెలియజేయడం ఆయన వచ్చి బాధితురాలికి మాజీ కో ఆప్షన్ సభ్యులకు తెలియజేయగా ఆయన స్పందించి ఆర్థిక సాయం అందజేశార నీ కుటుంబ సభ్యులు తెలిపారు. ఓటు వేసి కోరుట్ల వెళ్లిన తర్వాత గుండెల్లో నొప్పి రావడంతో ఆసుపత్రికి తీసుకువెళ్లే మార్గమధ్యలోని మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శనివారం రాత్రి శవాన్ని పోతంగల్ ఆదివారం అంత్యక్రియలు నిర్వహిస్తామన్నారు.

# అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలి...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని పాన్ గల్లీ రెడ్డికా సంఘానికి సంబంధించిన స్మశాన వాటిక భూమిలో ఇతరులు చేపడుతున్న అక్రమ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని సంఘం నాయకులు బోధన్ ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు. బోధన్ మండలం దుద్యాల్ తర్ఫా శివారు సర్వే నం.58/1 విస్తీర్ణం ఎ.(0-26)గుంటలు గల పోరంబోకు (సర్కారి) భూమిని బోధన్ రెడ్డి కా కుల సంఘం స్మశాన వాటిక కొరకు గతంలో కేటాయించడం జరిగిందని, అట్టి స్మశాన వాటికలో రెడ్డికా కుల సంఘం వారు ఎవరైన చనిపోతే పూడ్చిపెట్టడం జరుగుతుందన్నారు. ఇప్పుడు భూమిలో బోధన్ పట్టణానికి చెందిన అజయ్ వడియార్ తన మనషులను పెట్టి నిర్మాణం చేపడుతున్నారని పేర్కొన్నారు. ఈ భూమి తప్ప వేరే ఎక్కడ కూడా స్మశాన వాటిక కొరకు భూమి లేదని తెలిపారు. సర్వే నంబరులో చేపడుతున్న నిర్మాణ పనులను వెంటనే నిలిపివేసి, ఆ వ్యక్తిపై చట్ట పరమైన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. గుమ్ముల సాయరెడ్డి, అశోక్ రెడ్డి, అశోక్, అంకు రాములు, గుండేటి శంకర్ తదితరులు ఉన్నారు.

# వివాహ విందు వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండల కేంద్రం హంగర్గా ఫారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఫిరోజ్ తమ్ముడు రిసెప్షన్ ఫంక్షన్కు బాన్సుడ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి హాజరై పెళ్ళికొడుకుని ఆశీర్వదించాడు. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు, తదితరులు, ఉన్నారు.

# హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నేత శ్రీనివాస్ గార్గే



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ నాయకులు శ్రీనివాస్ గార్గే సోమవారం హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం, జ్ఞాపిక, అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు బిజెపి పార్టీ అభివృద్ధి ఇతరత్రా పార్టీ సంస్థాగత విషయాలపై చర్చించారు.ఆయన వెంట బిజెపి నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు.

# వెంకటేశ్వర బెంగళూరు బేకరీ అండ్ ప్రారంభించిన ఎంపీపీ గుప్త ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి

## కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి




టైమ్స్ అఫ్ వార్త - సంస్థ నారాయణపురం

సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర బెంగళూరు బేకరీ స్వీట్స్ నూతన ప్రారంభోత్సవం ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, బాలు నాయక్,ఉప్పల వెంకటేష్, గునుగంటి రాజు, జలంధర్ నాయక్, సింగం కృష్ణ, అబ్బన గోని వంశీ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి నరసింహ్మ స్వామి దేవాలయంలో శ్రీ ఋగ్వేద స్వాహాకార హవన కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్.





మాక్లూర్ కేంద్రములో గల శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతిస్వామి సంపూర్ణ ఆశీస్సులతో, స్వస్తి శ్రీ క్రోధినామ సంవత్సర వైశాఖ శుద్ధ నవమి అనగ 16.05.2024. గురువారం నుండి 22.05. 2024 బుధవారం వరకు మాక్లూర్ లో గల శ్రీ లక్ష్మి నరసింహ్మ స్వామి దేవాలయంలో శ్రీ ఋగ్వేద స్వాహాకార వహన కార్యక్రమాలు శ్రీ నర్సింల శాంత -మనోహర్ శాస్త్రి . నర్సింల కవిత -సురేష్ శాస్త్రి. నర్సింల అరుణ -రవి శాస్త్రి ఆధ్వర్యములో జరిగుచున్నది ఈ కార్య క్రమములో భాగంగా 20.05.2024 సోమవారం వేదం పండితులచేత వేద మంత్రాల తో, పూర్ణహుతి గావించారు. 22.05.2024 బుధవారం మహా అన్నదాన కార్యక్రమం యుంటుందని నిర్వకులు,మనోహర్ శాస్త్రి, సురేష్ శాస్త్రి, రావిశాస్త్రి తెలిపారు.

# ఉల్లాసంగా ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రెండు దశాబ్దాల క్రితం ఇదే పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ ఆత్మీయ సమ్మేళనాన్ని ఆనందోత్సాహల మధ్య జరుపుకున్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బోర్గా%శీ% పాంగ్ర లోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004 - 2005 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న ఈ విద్యార్థులంతా ఒక్కచోట కలుసుకున్నారు. రెండు దశాబ్దాల క్రితం వీరు విద్యార్థులు. ప్రస్తుతం ఆయా రంగాల్లో ఉద్యోగ, వ్యాపార, వృత్తుల్లో స్థిరపడ్డారు. ఆనాటి గురువుల బోధన ఫలితంగా ప్రయోజకులయ్యారు. ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి.. ఇక్కడే కలిసాము.. చదువులమ్మ చెట్టు నీడలో అనే పాట అందరి మనసులను కరిగింప చేస్తుంది. అయితే ఇదిలా ఉండగా ఇక్కడ చదువుకున్న వారు ఎంతోమంది ఎక్కడెక్కడికో వెళ్లి వృత్తి ఉద్యోగ రీత్యా దూర ప్రాంతాలలో ఉన్నప్పటికీ ఈ ఆత్మీయ సమ్మేళనం తిరిగి వీరందరినీ ఒకటి చేయడం మరువలేని మధుర జ్ఞాపకాలను తిరిగి నెమరు వేసుకునే కలయికగా చేసింది అనడంలో ఎటువంటి సందేహం లేదు. అదే విధానంలో వీరంతా ఈ సమ్మేళనంలో సంబరాలు జరుపుకున్నారు. అందులోని కొంతమంది తోటి పూర్వ స్నేహితుల కోసం వేదికపై స్టెప్పులేస్తూ అందరిని ఆహ్లాదపరచడం విశేషం. ఇందులో భాగంగా అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఒకరితో ఒకరు తిరిగి పరిచయాలు చేసుకునే విధానం వారిలో అంతులేని ఆనందాన్ని నింపింది. అదేవిధంగా అప్పటి గురువులను గౌరవించుకునే అవకాశం వీరికి దక్కింది. ఆనాడు విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను, క్రీడల్లో రాణించేందుకు శిక్షణ ఇచ్చి అందులో గుర్తింపు తెచ్చే దిశగా కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయున్ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థినిలు గాయత్రి, సంగీత వ్యాఖ్యలుగా వ్యవహరించి విశేషంగా ఆకట్టుకున్నారు. ప్రధానోపాధ్యాయుడు గంగారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ మేకల గంగాధర్, తెలుగు పండితులు సూర్యకుమారి, హిందీ పండితులు స్వరూప బెహెన్ జీ, ఇంగ్లీష్ టీచర్ సరళ, మధుమతి, లెక్కల మాస్టారు నరసయ్య, కిషన్, సామాన్య శాస్త్ర ఉపాధ్యాయులు శోభ, విజయ కుమారి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు మోహన్, జీవన్ లను ఘనంగా సన్మానించారు.

# చెరువు ఆయకట్టు రైతులను ఆదుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

చెరువు ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకోవాలని దామర చెరువు ఆయకట్టు రైతులు బోధన్ ఆర్డిఓ అంబదాస్ రాజేశ్వర్ ను కోరారు. చెరువు సైడ్ వాల్స్ డ్యామేజ్ జరిగి నీరు లీకై చెరువు ఆయకట్టు కింద పంట పొలాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని కోటగిరి మండల కేంద్ర రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని ఆర్డీవో కు వినతిపత్రం అందజేశారు. రైతులు వడ్ల శ్యాంసుందర్, వడ్ల ఉమాకాంత్, సోమ భాస్కర్, గంగాధర్, రాములు, గజేందర్, హనుమాండ్లు తదితరులు ఉన్నారు.

# హనుమాన్ దీక్ష స్వాములకు అన్నదానం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

పట్టణంలోని స్థానిక పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో సోమవారం నేరెళ్ల పూర్ణచందర్ కిరణమై కుటుంబ సభ్యులు హనుమాన్ దీక్ష తీసుకున్న స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు వందమంది హనుమాన్ స్వాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కృష్ణమాచార్యులు, హనుమాన్ దీక్షాదారులు కుర్రె మల్లికార్జున్, రజిత దంపతులు, నల్వాల సమ్మయ్య, నూనె సదానందం, ఆసంపల్లి నరేష్, కాంపెల్లి సుధాకర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
21-05-2024


## సింగరేణి రిటైర్డ్ కార్మికులకు 10 లక్షలు ఏరియర్స్ చెల్లించాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల ప్రతినిధి:

సింగరేణి వ్యాప్తంగా గ్రాట్యూటీ చెల్లింపులో అన్యాయాన్ని గురైన రిటైర్డ్ కార్మికులకు ఒక్కొక్కరికి పది లక్షల రూపాయల ఏరియర్స్ వెంటనే చెల్లించాలని సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ (టిఎన్టియుసి) ప్రధాన కార్యదర్శి ఠాకూర్ మణిరాం సింగ్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రాట్యూటి చట్టాలను సవరిస్తూ, పది లక్షల నుండి 20 లక్షల గ్రాట్యూటి పరిమితి పెంచుతూ 2018లో పార్లమెంట్ లో ఆమోదించగా, ప్రభుత్వ అధికారులకు 2016 నుండి, కోలిండియా, సింగరేణి అధికారులకు 2017 నుండి పెంచిన 20 లక్షల గ్రాట్యూటి ని అమలు చేస్తున్నారని తెలిపారు. కానీ 2016 నుండి 2018 వరకు రిటైర్డ్ అయిన కార్మికులకు పెరిగిన గ్రాట్యూటి చెల్లించలేదని, దీంతో సింగరేణివ్యాప్తంగా 3816 మంది రిటైర్డ్ కార్మికులకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వారికి ఒక్కొక్కరికి పది లక్షల రూపాయలు ఏరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రాట్యుటీ చట్టం ఉద్యోగులందరికీ ఒకే విధంగా ఉంటుందని, బొగ్గు పరిశ్రమల అధికారులు చెల్లించి, కార్మికులకు ఇవ్వకపోవడం తీవ్రమైన వివక్ష అని ఆరోపించారు. ఈ సమస్యపైన యూనియన్ ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, వెంటనే యాజమాన్యం స్పందించి, రిటైర్డ్ కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. అధికారుల చెల్లించి కార్మికులు చెల్లించకపోవడం సరైనది కాదని, వెంటనే రిటైర్డ్ కార్మికులకు 20 లక్షల రూపాయల పెరిగిన గ్రాట్యూటి చెల్లించాలని కోరారు. సింగరేణిలో గెలిచిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు సైతం ఈ సమస్యపై చొరవ చూపాలని కోరారు. లేనిపక్షంలో యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షుడు గద్దెల నారాయణ, బెల్లంపల్లి ఏరియా నాయకులు డి చంద్రమౌళి, వి వెంకటస్వామి, పాషా, జిల్లా నాయకులు ఓ జీవరత్నం, జి గంగయ్య, పొంతం యాదగిరి, కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు ఎండి హసన్, ఎస్ సదానందం, బొల్లు మల్లయ్య, సిహెచ్ రమేష్, ఎం నరసింహ, కొత్తూరు నారాయణ, ఎస్కే ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

### బిఆర్ఎస్ నేత డాక్టర్ రాజా రమేష్ బాబు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల ప్రతినిధి:

బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని, వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని బిఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్ బాబు తెలిపారు. ఇటీవల నియోజకవర్గంలోని సుద్దాల, కాంచనపల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడిలో గాయపడిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను మంగళవారం ఆయన మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా దాడి జరిగిన వివరాలు, వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని, వారికి అండగా ఉంటామని ధైర్యం చెబుతూ, కొంత ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, చెన్నూరు మండలం సుద్దాల గ్రామంలో ఇటీవల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఆత్కూరి రాజబాపు ఇంట్లోకి కాంగ్రెస్ నాయకులు అక్రమంగా చొరబడి, రాజబాబు అతని భార్య, తల్లిదండ్రులు, తమ్ముడు దాడి చేశారని, అదేవిధంగా చెన్నూర్ మండలం కాంచనపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కందుగుల విజయ్ పై సైతం కాంగ్రెస్ నాయకులు దాడికి పాల్పడి, అడ్డుకున్న అతని తల్లి విమల పై సైతం దాడి చేసి, తీవ్రంగా గాయపరచారని తెలిపారు. ఇదే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై దాడులకు పాల్పడటం సరైనది కాదన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు మండల ఎంపీపీ మంత్రిబాబు, జడ్పిటిసి మోతే తిరుపతి, సుద్దాల గ్రామ సర్పంచ్ రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏరియాను బతికించండి

### హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సింగరేణి ఏరియాలోని గనులు ఒక్కొక్కటిగా మూత పడుతుండతో ఏరియా భవిష్యత్తు అంధకారంగా మారిందని, నూతన బొగ్గు గనులను ప్రారంభించి,ఏరియాను బతికించాలని సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఎంఎస్) ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ కోరారు. సోమవారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏరియాలో ఇప్పటికే కేకే 1,ఆర్కే 1ఏ గనులు మూతపడ్డాయని, త్వరలోనే ఆర్కేపి ఓసిపి సైతం మూతపడుతుందని, ఇలా ఏరియాలో గనులన్నీ ఒక్కొక్కడిగా మూతపడడం ఆందోళన కలిగిస్తుందని తెలిపారు. వెంటనే ఏరియా పరిధిలోని కేకే 6, శ్రావణపల్లి ఓసిపి లను ప్రారంభించాలని కోరారు. అదేవిధంగా 50,60 సంవత్సరాలు నడవాల్సిన భూగర్భ గనులను ఓసిపి లుగా మార్చాలనే దురాశ తోనే భూగర్భ గనులను మూసి వేస్తున్నారన్నారు. ఆర్కేపి ఓసిపి ని ప్లానింగ్,ప్రణాళికలు లేకుండా మధ్యలో నిలిపివేయడం ఏమిటని ప్రశ్నించారు. ఆర్కేపి ఓసిపి సంబంధించిన ప్లానింగ్ లోపాలకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొత్త గనులు,కొత్త కార్మికులను తిరిగి తీసుకోకుంటే సింగరేణి మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. గతంలో జిపి రావు హయాంలో పరుగు పందెం పెట్టి తీసుకున్న కార్మికులు ప్రస్తుతం రిటైర్మెంట్ కు వచ్చారని,40 సంవత్సరాల తర్వాత మరల తిరిగి పరుగు పందెం ద్వారా నూతన ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ ప్రసాద్,అధ్యక్షుడు జక్కుల నారాయణ,ఏరియా ఉపాధ్యక్షుడు జే శ్రీనివాస్, కేంద్ర కమిటీ నాయకుడు వెల్ది సుదర్శన్,నాయకులు అనిల్ రెడ్డి, దుర్గం లక్ష్మణ్,గౌస్,చొప్పరి రామస్వామి,నవీన్ పాల్గొన్నారు.

## ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

మహిళలు ఆర్థికంగా ఏదిగి నప్పుడే మహిళా సాధికారత సాధ్య మవుతుందని స్టేట్ ఇన్స్టి ట్యూట్ అఫ్ టెక్నాలజీ (ఎస్ఐ ఈటి) హైదరబాద్ ఇంచార్జ్ డాక్టర్ రవికాంత్ రావు తెలిపారు. సోమవారం వయోజన విద్యా శాఖ,లయన్స్ క్లబ్ మంచిర్యాల సఖీ ఆద్వర్యంలో నడుస్తున్న వయోజన విద్యా, కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ముందుగా అభ్యాసకులతో మాట్లాడి,శిక్షణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,నేటి పోటీప్రపంచంలో మహిళలు తమ నైపుణ్యాలను పెంచుకోవాలని తద్వారా వారికి అనువైన రంగంలో రాణించ వచ్చునన్నారు. మహిళలు విద్యను అశ్రద్ధ చేయకూడదని ఓపెన్ డిగ్రీ,ఇంటర్ చదువు కునేందుకు వయస్సు అడ్డం కాదని,అదిశగా ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ మంచిర్యాల తిరుపతి, వయోజనవిద్యా శాఖ సంచాలకులు అజ్మీరా పురుషోత్తం నాయక్, ఎస్ఓ ఎస్ఎన్ మూర్తి, మంచిర్యాల లయన్స్ క్లబ్ సఖి అధ్యక్షురాలు బండ శాంకరీ, డిఆర్పి లు ఆర్ ప్రకాశం, ఈ సువర్ణ, సుందిళ్ల రమేష్, శిక్షణ కేంద్రం కోఆర్డినేటర్ ఉప్పులేటి గోపిక, కన్వీనర్ ఉప్పులేటి నరేష్, ట్రైనర్ ఉప్పులేటి శారద, శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ని గెలిపించాలి

### సిపిఐ (ఎం ) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు



టైమ్స్ ఆఫ్ వార్త మోతె

కోదాడ మోతె :నల్గొండ,ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మద్దతు ప్రకటిస్తున్నామని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. సోమవారం మోతె మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి జరగనున్న శాసనమండలి ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతివ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర పార్టీ నిర్ణయించిందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో లౌకిక విలువలు, ప్రజాస్వామ్యం కోసం, ఇండియా బ్లాక్ భాగస్వామి అయిన కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నామన్నారు. ప్రస్తుత పరిస్థతుల్లో బీజేపీని ఓడించటం కోసం ఇండియా కూటమి భాగస్వామి అయిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మద్దతు ప్రకటిస్తున్నదని,పట్టభద్రులైన ఓటర్లు కాంగ్రెస్ అభ్యర్థికి ఓటేసి గెలిపించాలనీ, మతోన్మాద బీజేపీని ఓడించాలని కోరారు సిపిఐ (ఎం) మండల కమిటీ సభ్యులు కక్కిరేణి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ(ఎం) మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, సిపిఐ(ఎం) మండల కమిటీ సభ్యులు గుంట గాని ఏసు, కిన్నెర పోతయ్య, చర్లపల్లి మల్లయ్య, దోసపాటి శ్రీను, నాయకులు గురజాల వెంకన్న,కొండ శ్రీరాములు,ఇండ్ల వెంకన్న, గురజాల చిన్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక కాలనీలో నీటికి కటకట

### చేతి పంపుపై ఆధారపడుతున్న కార్మిక కుటుంబాలు

### ఫిర్యాదు చేసిన పట్టించుకోని సింగరేణి అధికారులు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

కార్మికుల సంక్షేమం కొరకు సింగరేణి యాజమాన్యం ఎల్లప్పుడు కృషి చేస్తామని చెబుతున్న సింగరేణి యాజమాన్యం క్షేత్రస్థాయిలో దాన్ని అమలు చేయడం లేదని ఆరోపణలు సర్వత్ర వ్యక్తమవుతున్నాయి. ఏరియాలోని 1వ జోన్, భగత్ సింగ్ నగర్ లోని సింగరేణి క్వార్టర్ లకు గత కొద్ది రోజులుగా పంపులు సరిగా రాకపోవడంతో కార్మికులు,కార్మిక కుటుంబాలు నీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. ఈ విషయమై పలుమార్లు ఏరియా సివిల్ విభాగంలో ఇప్పటికే మూడు సార్లు ఫిర్యాదు చేసినప్పటికీ,అధికారులు పట్టించుకోవడంలేదని కార్మికులు, కార్మిక కుటుంబాలు ఆరోపిస్తున్నాయి. సివిల్ అధికారుల తీరుతో కార్మిక కుటుంబాలు ప్రతిరోజు తమ నిత్య నీటి అవసరాలు తీర్చుకోవడం కొరకు సమీప బోరింగ్ లపై ఆధారపడి జీవిస్తున్నాయి. ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రకృతి విరుద్ధంగా భూగర్భ గనిలో పని చేస్తూ, దేశానికి వెలుగునిచ్చే కార్మికుల సంక్షేమాన్ని, సమస్యలను అధికారులు, కార్మిక సంఘాలు పట్టించుకోకపోవడం బాధాకరమని కార్మిక వర్గం ఆవేదన వ్యక్తం చేస్తుంది. సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల సమయంలో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాలు, గెలిచిన అనంతరం కార్మికుల సమస్యలు పట్టించుకోవడంలేదని కార్మికులు, కార్మిక కుటుంబాలు వాపోతున్నారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు, యూనియన్ నాయకులు స్పందించి, కార్మికుల కుటుంబాలకు సక్రమంగా నీటి సరఫరా అయ్యేలా చూడాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

# కాలనీల్లో ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

### వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



వనస్థలిపురం డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి దశలవారీగా ప్రాధాన్యత క్రమంలో తన వంతు కృషి చేస్తానని,వనస్థలిపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీలో వర్షాకాలంలో ముంపునకు గురై కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్య శాశ్వత పరిష్కారం కోసం రెండు కోట్ల 90 లక్షల రూపాయల నిధులతో 1200 ఎం ఎం పైప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగిందని వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో వర్షాకాలంలో ముంపునకు గురవుతున్న కాలనీలో ఆయన కాలనీవాసులు అధికారులతో కలసి పర్యటించారు.

ఈ సందర్భంగా రాగుల మాట్లాడుతూ క్రిస్టియన్స్ కాలనీ నుండి హెచ్ పి పెట్రోల్ బంక్ అనురాధ కాలనీ వరకు సీఎం రేవంత్ రెడ్డి చొరవతో సీసీ రోడ్డు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అభివృద్ధి పనులు చేపట్టే ముందు అన్ని కాలనీ సంక్షేమ సంఘాల అధ్యక్షులు, అధికారులతో సంప్రదించి వారి సలహాలు సూచనలు పరిగణలోకి తీసుకొని సీసీ రోడ్డు పైప్ లైన్ పనులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జూన్ నెల చివరి వరకు ఈ పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజిరెడ్డి నగర్ కాలనీ అధ్యక్షులు విష్ణుమూర్తి, సెక్రటరీ రాజు, శ్రీ వెంకటరమణ కాలనీ ప్రెసిడెంట్ గుర్రం నవీన్ కుమార్, సెక్రటరీ వెంకటేష్, న్యూ వెంకటరమణ కాలనీ ప్రెసిడెంట్ రమేష్ రెడ్డి, సెక్రటరీ నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం..

(మొదటి పేజీ తరువాయి)..

పరీక్షలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. మరోసారి ప్రజాధనం వృధాకాకుండా ముందుకు పోతున్నామని చెప్పారు. ప్రాజెక్ట్ పనులకు సంబంధించి దొంగ సర్టిఫికెట్లు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### ఆగస్టు 15లోగా రుణమాఫీ

ఈ ఏడాది ఆగస్టు 15లోగా రుణమాఫీ చేసి తీరుతామని క్యాబినెట్ భేటీ అనంతరం మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. " ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ రాష్ట్రమంతా జరుగుతున్నది. ఉత్తర తెలంగాణలోని కొన్ని చోట్ల వర్షాల వల్ల ధాన్యం కొనుగోలులో కొంత ఆలస్యం జరిగింది. మిగిలిన మొత్తాన్ని వారం రోజుల్లో పూర్తిగా కొంటాం, ధాన్యం కొనుగోలుపై



బీఆర్ఎస్ డ్రామాలు చేస్తున్నది. పదేండ్లు రైతులను పట్టించుకోకుండా ఇప్పుడు రైతులపై లేని ప్రేమ ఒలకబోస్తుంది. డీఎస్సీ నోటిఫికేషన్‌పై మా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. క్యాబినెట్ భేటీకి సంబంధించిన చాలా అంశాలను జూన్ 5 న తెలియజేస్తాం" అని ఆయన వెల్లడించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

విద్యుత్ వినియోగదారులకు మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ ఎస్ టి మల్లేశం సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, 33/11కేవి అందుగులపేట విద్యుత్ లైన్ మరమ్మతులు, విద్యుత్ లైన్ లను తాకుతూ, దగ్గరగా ఉన్న చెట్టుకొమ్మలను కట్టు వేయడం కొరకు మంగళవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. పట్టణంలోని సింగరేణి ఏరియా జిఎం కార్యాలయం, యాపల్, కేకే 2, ఊరు మందమర్రి, ఎర్రగుంటపల్లి, మార్కెట్, దీపక్ నగర్, శ్రీపతి నగర్, దొరల బంగ్లా, పాలచెట్టు, పులి మడుగు, అందుగులపేట, కోటేశ్వరరావు పల్లె, నార్లపూర్, బొక్కలగుట్ట, విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని,అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

TIMES OF VARTHA (21-05-24)fF_times of varha main (13-2).qxd 5/21/2024 6:02 AM Page 5



టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 21-05-2024



## ఆసుపత్రికి వచ్చిన ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలి

**జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.కళావతి బాయి**



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి

ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలకు విచ్చేయు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలని జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి పేర్కొన్నారు. ఈరోజు కంబాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఈదుల పూసల పల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరమును ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడి సిబ్బందికి తగిన ఆదేశాలు సూచనలు చేయడం జరిగింది. 12 వారాల్లోపు గర్భిణీ స్త్రీలను నమోదు చేయాలని, గర్భిణీ స్త్రీలకు మొదటి, రెండు పరీక్షలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారితో చేయించాలని, మూడు నాలుగు పరీక్షలు జిల్లాలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో ఉన్న స్త్రీ వైద్య నిపుణుల తో చేయించుకునేల అవగాహన కల్పించాలని, సి- సెక్షన్ల ప్రసవాలను తగ్గించి, సాధారణ ప్రసవాల సంఖ్య పెంచే విదంగా ప్రజలలో అవగాహన కల్పించాలని, ఔట్ పేషెంట్ సేవలను మెరుగు పరుచాలని ఆమె తెలిపారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్ర పరిధిలో జరుగుతున్న గర్భస్రావాల పైన నిఘా ఉంచాలని, ముఖ్యంగా ముందు కాన్పులో ఆడపిల్ల ఉండి మళ్లీ గర్భం ధరించి 14 వారాల తదుపరి గర్భస్రావం జరిగినట్లయితే అలాంటి వారిపై ప్రత్యేక నిఘా ఉంచి జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా అసంక్రమిత వ్యాధులైన బీపీ,షుగర్, క్యాన్సర్ వ్యాధుల కొరకు 30 సంవత్సరములు పైబడిన వారిని స్క్రీనింగ్ చేసి అవసరమైన వారికి మందు లను అందించాలని , వ్యాధి నిరోధక టీకాలు 100% టార్గెట్ పూర్తిచేయాలని పేర్కొనడం జరిగింది.ఆర్.బి.ఎస్.కే వైద్యాధికారులు మరియు సిబ్బంది తమ యొక్క అడ్వాన్స్ టూర్ ప్రోగ్రాం ప్రకారం గా విధులు నిర్వహించాలని, లేని యెడల తగిన చర్యలు తీసుకుంటానని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ కొప్పు ప్రసాద్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ సౌజన్య ఆరోగ్య కార్యకర్త గోవిందమ్మ, సరిత ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**జిల్లావ్యాప్తంగా 37 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు**

**సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్**





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ఈ నెల 24 నుంచి జూన్ 3 వరకు కొనసాగనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ ఎస్. కిరణ్ కుమార్ ఆదేశించారు. అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ సోమవారం తన ఛాంబర్ లో సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 17, 327 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు 11,282 మంది విద్యార్థులు హాజరుకానుండగా, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 6,045 మంది హాజరుకానున్నారని వివరించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పరీక్షల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా 37 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్షలు రెండు సెషన్లలో జరుగుతాయని, ప్రతీరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంట వరకు, తిరిగి సాయంత్రం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు కొనసాగుతాయన్నారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ ఏర్పాట్ల గురించి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవికుమార్ అదనపు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఇప్పటికే దాదాపుగా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని వివరించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ప్రతీ అంశాన్ని కూలంకషంగా పరిశీలిస్తూ తుది ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. పోలీస్, ఆర్టీసీ, రెవెన్యూ, పోస్టల్, మెడికల్ అండ్ హెల్త్ తదితర లైన్ డిపార్ట్మెంట్ లకు చెందిన జిల్లా స్థాయి అధికారులను ఇప్పటికే సంప్రదించి ఏర్పాట్ల విషయమై సమాచారం అందించామన్నారు.

**నిర్ణీత సమయానికి ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి..**

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. పరీక్షలు ప్రారంభం అయ్యే నిర్ణీత సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని హితవు పలికారు.

విద్యార్థులు తమ తమ కళాశాలల నుంచి హాల్ టిక్కెట్లు పొందవచ్చని, నేరుగా వెబ్ సైట్ నుంచి కూడా డౌన్ లోడ్ చేసుకోవచ్చని సూచించారు. కాగా, ఎలాంటి లోటుపాట్లను తావులేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రశ్నాపత్రాలను ఆయా రూట్ వారీగా పోలీసు బందోబస్తు మధ్య తీసుకెళ్లాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, తగిన పోలీసు బందోబస్తు ఉండేలా చూడాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసిఉంచాలని ఆదేశించారు. వేసవి తీవ్రత దృష్ట్యా ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా రక్షిత మంచినీటి వసతి అందుబాటులో ఉంచాలని, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనెలా చర్యలు తీసుకోవాలని, తగినంత గాలి, వెలుతురు ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లతో ఆశా వర్కర్లు, ఏఎన్ఎం లను ఎగ్జామ్ సెంటర్లలో అందుబాటులో ఉంచాలని, పరీక్షలు కొనసాగే సమయాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు రవాణా పరంగా ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పరీక్షా సమయాలకు అనుగుణంగా బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. విద్యార్థులు ఎలాంటి ఆందోనళకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆయా పరీక్షా కేంద్రాల్లో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్లను నియమించాలని అన్నారు. కాపీయింగ్ ను నిరోధించేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. సమీక్షా సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# క్రికెట్ పందెం3 ఫుల్ స్టాప్ ప్రాణసంకటం!

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

మన దేశంలో క్రికెట్ జూదం ఎంతోమందిని రోడ్డున పడేస్తోంది. , యువతకు ప్రాణసంకటంగా మారుతోంది. , క్రికెట్ పోటీలు మొదలవ్వగానే కుర్రాళ్లను బెట్టింగ్ భూతం ఆవహిస్తోంది. , ప్రస్తుతం ఐపీఎల్తో మొదలైన పందేలు రాబోయే టీ20 ప్రపంచకప్ నాటికి పతాక స్థాయికి చేరుకోనున్నాయి.అప్పులు తీర్చే దారిలేక ఇటీవల బెంగళూరులో ఓ కుటుంబం బలైంది. , అమ్మానాన్నలకు తెలియకుండా బంగారం అమ్మేసిన ఓ కుర్రాడికి బలవన్మరణమే పరిష్కారంగా తోచింది. ఈ ఉదంతాలకు కారణం- క్రికెట్ జూదమే!, సరదాగా మొదలుపెట్టి, పూర్తిగా కూరుకుపోయి, అప్పులు తీర్చలేక ప్రాణాలే పణంగా పెడుతున్నారు. ఎక్కడెక్కడో జరిగే ఆటలపోటీలు మొదలుకొని ప్రపంచకప్దాకా బెట్టింగ్కు ఏదీ అనర్హం కాదన్నట్లుగా సాగుతోంది. , ఒకప్పుడు నగరాల్లో మాత్రమే క్రికెట్ మ్యాచ్ల సందర్భంగా జూదాలు నడిచేవి. , ఇప్పుడీ మహమ్మారి గ్రామాలకూ పాకింది. , బంతి, వికెట్, సిక్స్, ఫోర్, మ్యాచ్ల చొప్పున విభజించి బెట్టింగ్ కాస్తున్నారు. పేరున్న క్రికెటర్లు, సినీ తారలు బెట్టింగ్ యాప్లకు ప్రచారకర్తలుగా పనిచేస్తుండటంతో అభిమానుల్లో కూడా జూదం ఆడటం తప్పు కాదనే భావన నెలకొందనే విమర్శలున్నాయి. , ఏదోఒక మార్గంలో డబ్బులు సంపాదించాలనే కోరిక పెరగడమే వారిని ఈ దిశగా ఉసిగొల్పుతోంది.

**లొసుగులను ఆసరాగా చేసుకుని..**

ముందు సరదాగా మొదలుపెట్టి, కాస్త డబ్బులు రాగానే ఆశ పెరిగి, ఉన్నదంతా ధారపోసి చివరికి డబ్బులు పోగొట్టుకోవడం జూదగాళ్లకు పరిపాటిగా మారింది. , కొంతమంది అప్పులు చేసి మరీ డబ్బులు తెచ్చి పందెంకాసి నష్టపోతున్నారు. రుణదాతల ఒత్తిడి భరించలేక ప్రాణాలు తీసుకుంటున్నారు. ఇటీవలి కాలంలో మహిళలు సైతం పందెం కాయడానికి వెనకంజ వేయడం లేదు. , బెంగళూరులో ఒక మహిళ కోటి రూపాయలదాకా పోగొట్టుకుని చనిపోవడమే ఇందుకు నిదర్శనం. , ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో కొన్ని బెట్టింగ్ యాప్లపై నిషేధం ఉంది. 2023లో కేంద్ర ప్రభుత్వం 174 బెట్టింగ్ యాప్లను నిషేధించింది. అయినప్పటికీ వేర్వేరు మార్గాల్లో పందేలు కొనసాగుతూనే ఉన్నాయి. క్రికెట్ పందేలు అంతకంతకూ విస్తరించడానికి సామాజిక మాధ్యమాలు సైతం ఊతమిస్తున్నాయి. ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్ వంటి వేదికలను ఉపయోగించుకొని బెట్టింగ్ యాప్లను ప్రచారం చేయడం ద్వారా జూదరులను ఆకర్షిస్తున్నారు. , ఐపీఎల్, ప్రపంచకప్ లాంటి ప్రధాన క్రీడోత్సవాలు జరుగుతున్నప్పుడు సుమారు 34 కోట్ల మందికిపైగా జూదంలో పాల్గొంటున్నట్లు విదితమవుతోంది. 2027 నాటికి జూద విపణి 8.59 శాతం పెరిగే అవకాశాలున్నట్లు నిపుణుల అంచనా. 1867 చట్టం ప్రకారం బెట్టింగ్ నేరం.కానీ సిక్కిం, గోవా లాంటి పలు రాష్ట్రాల్లో క్రికెట్ బెట్టింగ్ను అధికారికంగానే కొనసాగిస్తున్నారు. నైపుణ్యం ఆధారంగా సాగే జూదం బెట్టింగ్ చట్టం పరిధిలోకి రాదనేది కొంతమంది వాదన. చట్టంలోని లొసుగులను ఆసరాగా చేసుకుని యువత పందేలకు పాల్పడుతున్నారు.

**అవగాహన పెంపే కీలకం..**



క్రికెట్ బెట్టింగ్కు ఉద్దేశించిన ఒక యాప్లో కోట్ల మంది వినియోగదారులు ఉండటం జూదం ఏ స్థాయిలో నడుస్తోందనేందుకు ఉదాహరణ. క్రికెట్ పోటీలు నడిచే సమయంలో వచ్చే టీవీ ప్రకటనల్లో 18 శాతం వాటా ఈ ఫాంటసీ గేమింగ్ యాప్లదే. కోట్ల రూపాయలు గెలుచుకుంటున్నట్లు ఈ యాప్లు ప్రచారం చేస్తున్నాయి. కానీ, నిజానికి లక్షలమంది పాల్గొనే జూదంలో ఎక్కువమంది గెలుచుకునేది చాలా చిన్న మొత్తాలే. ఇలాంటి వాస్తవాల్ని పట్టించుకోకుండా, ఎప్పటికైనా అదృష్టం వరించకుండా ఉంటుందా అన్న ఆశతో మధ్య తరగతి యువత పందేలు కాస్తూ డబ్బులు నష్టపోతున్నారు. యాప్ల ద్వారా జరిగే జూదం ఒక ఎత్తయితే, పబ్లు, క్లబ్లలో పెద్ద తెరలను ఏర్పాటుచేసి బెట్టింగ్ చేయడం మరో ఎత్తు.ఇలాంటి చోట్ల ఎవరెంత పెట్టుబడి పెడుతున్నారో ఎంత నష్టపోతున్నారో అసలు లెక్కే ఉండటంలేదు. భారీ క్రికెట్ పోటీలు జరుగుతున్నప్పుడు చిన్న ఊళ్ల నుంచి పట్టణాలకు వచ్చి మరీ పబ్లలో జూదం ఆడేవాళ్లు పెరిగిపోతున్నారు. , బెట్టింగ్ ధ్యాసలో పడి చదువుల్నీ అటకెక్కిస్తున్నారు. , చివరికి జూదానికి బానిసలుగా మారిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో చట్టాలను మరింత కఠినతరం చేయడం ద్వారా ఈ వ్యసనానికి అడ్డుకట్ట వేయాలి. బెట్టింగ్లతో తలెత్తే నష్టాల గురించి యువతలో అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది. సినీ, క్రీడా ప్రముఖులు తమ వంతు బాధ్యతగా అవగాహన కార్యక్రమాల్ని నిర్వహిస్తే పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకొనే అవకాశాలున్నాయి. , విద్యాసంస్థల్లో నిరంతరం ఈ దిశగా చైతన్య కార్యక్రమాలు నిర్వహించడంవల్ల విద్యార్థులకు జూదంపై మోజు తగ్గుతుంది. పందేల వల్ల కలిగే ప్రమాదాల్ని గుర్తించే అవకాశం పెరుగుతుంది.

## పలు విత్తన షాపుల తనిఖీ.. బోధన్ ఏసీపీ శ్రీనివాస్



టైమ్స్ ఆఫ్ వార్త -ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలోని పలు విత్తన షాపులను సోమవారం బోధన్ ఏసిపి శ్రీనివాస్, మండల వ్యవసాయ శాక అధికారి సిద్ది రామేశ్వర్ లు తనిఖీ చేశారు.నకిలీ విత్తనాలు పురుగు మందులను అరికట్టాలని ప్రభుత్వం అదేశించడంతో వారు పలు దుకాణాలను ఆకస్మికంగా తనికీ చేశారు. నకిలీ విత్తనాలు, పురుగుల మందులు, అమ్మినట్టులైతే చర్యలు తప్పవని అలాగే విత్తనాలు పరుగుల మందుల కొనుగోలుపై బిల్లులు తీసుకోవాలని వారు రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో బోధన్ రూరల్ సిఐ నరేష్, ఎస్ఐ వంశీ కృష్ణ రెడ్డి, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## కళాకారుడు మరణించిన ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచే ఉంటాడు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



కళాకారుడి దేహానికి మరణం ఉన్న తన కళ ద్వారా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న కళాకారుడు ఎప్పటికీ చిరంజీవిగా నిలిచి ఉంటారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి అన్నారు. పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ రావి నారాయణరెడ్డి కాలనీ సిపిఐ పార్టీ కార్యాలయంలో సోమవారం ప్రజానాట్యమండలి బృందం ఆధ్వర్యంలో కళాకారుడు చిన్న మూడవ వర్ధంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి విచ్చేసి చిన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ పుట్టిన ప్రతి మనిషి గిట్టడం సహజమేనని అందులో చిన్నాలాంటి కొందరు మాత్రమే తమ కళల ద్వారా ప్రజల హృదయాల్లో నిలిచి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేణుగోపాల చారి, స్థానిక కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరి సింగ్ నాయక్, చిన్న కుటుంబ సభ్యులు, ప్రజానాట్యమండలి కళాకారులు, ప్రజా సంఘాల నాయకులు, మహిళా సమాఖ్య నాయకురాలు, సిపిఐ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని చిన్నా చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.

## రేవ్ పార్టీ భగ్నం..

(మొదటి పేజీ తరువాయి)..

ఈ ఆరోపణలను ఆమె ఖండించారు. ఆ రేవ్ పార్టీతో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ విషయంపై ప్రత్యేక వీడియోను విడుదల చేశారు. తాను ఎక్కడకు వెళ్లలేదని చెప్పారు. హైదరాబాద్లోనే ఉన్నానని, ఇక్కడ ఫామ్హౌస్లోనే ఎంజాయ్ చేస్తున్నట్లు తెలిపారు. తనపై వస్తోన్న వార్తలను నమ్మవద్దని, అవి ఫేక్ న్యూస్ అని పేర్కొన్నారు. అక్కడ ఎవరు ఉన్నారో తనకు తెలియదని వివరించారు. దయచేసి మీడియాలో తనపై వచ్చే వార్తలను నమ్మకండని హేమ విజ్ఞప్తి చేశారు.

**నా పేరు రావడం వెనుక కుట్ర దాగుందన్న మంత్రి కాకాణి**

బెంగళూరు రేవ్ పార్టీలో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి సంబంధించిన వారు ఉన్నట్టు జరుగుతున్న ప్రచారంతో తాజాగా ఆయన స్పందించారు. బెంగళూరు రేవ్ పార్టీలో తన పేరు తెర మీదికి రావడం వెనక కుట్ర దాగుందని ఆయన ఆరోపించారు. ఎంఎల్ఎ స్టిక్కర్ ఉందన్న నెపంతో తనపై బురద చల్లడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదంతా



టిడిపి నాయకులు చేస్తున్న దుష్ప్రచారమేనని ఆయన తెలిపారు. ఇదంతా వాళ్ళ కుట్ర రేవ్ పార్టీలో పట్టుబడ్డ కారుతో కానీ, ఆ కారు ఓనర్ తో కానీ, ఆ కారులో ప్రయాణించిన వారితో కానీ తనకు ఎటువంటి సంబంధం లేదని, ఆ కారు రిజిస్ట్రేషన్ విజయవాడకు చెందిన తుమ్మల వెంకటేశ్వరరావు అనే వ్యక్తి పేరుతో ఉందని అతను ఎవరో కూడా తనకు తెలియదన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి భయంతోనే టిడిపి నేతలు, వాళ్ళ అనుకూల మీడియా తనపై లేనిపోని దుష్ప్రచారం చేస్తున్నారని కాకాణి గోవర్ధన్ రెడ్డి మండిపడ్డారు. పోలీసులకు ఫిర్యాదు చేశానన్న మంత్రి కాకాణి కారుపై ఎంఎల్ఎ స్టిక్కర్స్ వినియోగించిన వారు జిరాక్స్ కాపీలను వినియోగించారని నా ప్రమేయం లేకుండానే వారు నా పేరుతో ఉన్న ఎమ్మెల్యే స్టిక్కర్స్ వినియోగించారని, దీనిపై ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేశానన్నారు. బెంగళూరు నార్కోటిక్ పోలీసులు కేసు నమోదు చేశారని పేర్కొన్న ఆయన సమగ్ర దర్యాప్తు జరిపి దోషులపై చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాను అంటూ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వెల్లడించారు. .తనకు ఈ వ్యవహారంతో ఎలాంటి సంబంధం లేదని మరోమారు స్పష్టం చేశారు.

**రేవ్పార్టీలో ట్విస్ట్.. హేమ పార్టీలోనే ఉందంటూ పోలీసుల ప్రకటన..!**

బెంగళూరు రేవ్ పార్టీ కేసులో ట్విస్ట్ చోటుచేసుకుంది. టాలీవుడ్ నటి హేమ ఈ రేవ్ పార్టీకి హాజరైనట్లు కన్నడ మీడియాలో టాక్ వినిపించింది. అయితే మొదట దీనిపై స్పందించిన హేమ తాను రేవ్ పార్టీలో లేనని, హైదరాబాద్ లో ఉన్నానని తెలిపింది. హైదరాబాద్ లోని ఓ ఫామ్ హౌస్ లో చిల్ అవుతున్నానని తెలిపింది. బెంగళూరు రేవ్ పార్టీతో తనకు ఏం సంబంధంలేదని తెలిపింది. తనను ఈ వివాదంలోకి లాగొద్దంటూ రిక్వెస్ట్ చేసింది. అయితే ఇక్కడే బెంగళూరు పోలీసులు ఊహించని షాక్ ఇచ్చారు. రేవ్ పార్టీకి హాజరైన వారి ఫోటోలను పోలీసులు విడుదల చేశారు. అందులో సినీ నటి హేమ ఫోటో కూడా ఉంది. పార్టీలో ఉన్నవారి లిస్టులో నటి హేమ కూడా ఉన్నారని పోలీసులు వెల్లడించారు. పోలీసుల ప్రకటనతో నటి హేమ అడ్డంగా బుక్కై పోయారు. కాగా నటి హేమ తెలుగు, తమిళం, మళయాలం సినిమాల్లో నటించింది. వందలాది సినిమాల్లో ఆమె వివిధ పాత్రలు పోషించి తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకుంది.

TIMES OF VARTHA (21-05-24)fF_times of varha main (13-2).qxd 5/21/2024 6:02 AM Page 6



# పాతికేళ్లుగా వీరే.. అభివృద్ధి నీరే

**స్టేడియం నిర్మాణానికి సరిపడా స్థలం ఉన్నా నిర్మాణానికి నోచుకోని దుస్థితి**

**ఇతర మైదానాలలో ప్రాక్టీస్లు నిర్వహిస్తూ పబ్బం గడుపుతున్న వైనం**

**రెండు దశాబ్దాలుగా ఉన్న కోలాహలం ప్రస్తుతం శూన్యం**

**నిజామాబాద్ జిల్లాలో కనుమరుగవుతున్న క్రికెట్**

**వేధిస్తున్న క్రీడా వసతులు, సౌకర్యాల లేమి**

**ఆసక్తి ఉన్నా ఖరీదైన క్రీడ కావడంతో ఆదరణ కరువు**

**ఇకనైనా క్రికెట్ కు మోక్షం లభించేనా...?**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

గత పాతికేళ్లుగా బాధ్యులు వీరే కానీ అభివృద్ధి మాత్రం నీరుగార్చే స్థితికి చేరుకుంది. నిజామాబాద్ జిల్లా క్రీడలకు అడ్డాగా చరిత్ర ఉంది. ప్రధానంగా క్రికెట్ క్రీడ పట్ల అవగాహన లేనివారు ఉండరు. చిన్నపిల్లాడి నుంచి వృద్ధుల వరకు ఈ క్రికెట్ పై మక్కువ ఎంతో ఉంతుంది. అందుకే క్రికెట్ అంతర్జాతీయ స్థాయిలో అన్ని క్రీడలకు మించిన ఆదరణ పొందుతోంది. అదే తీరులో నిజామాబాద్ జిల్లా సైతం క్రీడలకు పుట్టినిల్లుగా పేరు గడించింది. రెండు దశాబ్దాల క్రితంతో పోలిస్తే ప్రస్తుతం నిజామాబాద్ జిల్లాలో క్రికెట్ రంగం అట్టడుగునకు చేరుకుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. అయితే గత 25 సంవత్సరాలుగా అధ్యక్ష కార్యదర్శులు గా కొనసాగుతున్న వీరు ఇరువురు స్థానికంగా లేకపోవడంతో ప్రస్తుతం ఈ క్రీడా పూర్తిగా నీరుగార్చే పరిస్థితికి దిగజారిపోయింది. గత ఐదు సంవత్సరాల క్రితం ఆయా వయోపరిమితులలో లీగ్ టోర్నీలు నిర్వహించేవారు. ఏడాది పొడుగునా ప్రతి సీజన్లో నిజామాబాద్ జిల్లా కేంద్రంగా క్రికెట్ కోలాహలం జరిగేది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఇదివరకు వివాదంలో ఉండటంతో జిల్లాలలో క్రికెట్ పై మక్కువ తగ్గుతూ వస్తోంది. అంతేకాకుండా కోవిడ్ సమయంలో సైతం అన్ని క్రీడలతో పాటు క్రికెట్ పరిస్థితి అదే విధంగా మారింది. నిజామాబాద్ క్రికెట్ అసోసియేషన్ గత కొన్ని సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురవుతున్న సందర్భాలు లేకపోలేదు. పేరుకే అధ్యక్ష కార్యదర్శులు గా వ్యవహరిస్తూ కిందిస్థాయి బాధ్యులకు క్రికెట్ ఎంపికలు, నిర్వహణ బాధ్యతలు అప్పగించడంతో వారు తమ వంతుగా చేయాల్సిన కృషిని చేస్తూ వచ్చారు. ఈ తతంగమంతా తూతు మంత్రం గానే కొనసాగింది. అసలైన నాయకులు ప్రత్యక్షంగా లేకపోవడంతో ప్రోత్సహించేవారు కరువై ఆటకు దూరమవుతున్న వారు లేకపోలేదు. అయితే నిజామాబాద్ సమీపంలోని గూపన్ పల్లి శివారులో గల కేశపూర్ ప్రాంతంలో సుమారు 7 ఎకరాల స్థలాన్ని నిజామాబాద్ క్రికెట్ అసోసియేషన్ కోసం స్టేడియం నిర్మాణానికి హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కేటాయించింది. ఏళ్లు గడుస్తున్నా అక్కడ స్టేడియం నిర్మించకపోవడం పట్ల పలు సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. అన్నీ ఉన్న అల్లుడు నోట్లో శని అనే విధంగా నిజామాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మించాల్సిన స్టేడియం పరిస్థితి దయనీయంగా మారింది. దీంతో ఆసక్తి ఉన్న పలుచోట్లలో సీనియర్ క్రీడాకారులు, క్రికెట్ లో అనుభవజ్ఞులైన వారు జిల్లా కేంద్రంలోని నలుమూలల ప్రైవేటు క్రికెట్ అకాడమీ లను నెలకొల్పుకొని సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. ఖరీదైన క్రీడ కావడంతో తమకు తోచిన విధంగా విద్యార్థులను క్రికెట్లో రాణించేందుకు ఈ అకాడమీల నుంచి భావితరాలలో రాణించాల్సిన క్రీడాకారుల ఉత్పత్తి జరుగుతుంది. ఈ నేపథ్యంలో అసోసియేషన్ సరైన బాధ్యత వహించకపోవడంతోనే అకాడమీలు వెలుస్తున్నాయని పలువురు చర్చించుకుంటున్నారు. పాతికేళ్లుగా సంఘం బాధ్యతలు వహిస్తున్న వారు స్థానికంగా ఉండకపోవడంతోనే సరైన పర్యవేక్షణ లేక క్రీడా ఆదరణ కోల్పోతుందని తెలుస్తోంది. ఇప్పటికైనా ప్రపంచంలోనే అతి ప్రాచుర్యమైన ఈ క్రికెట్ క్రీడను ప్రోత్సహించి నిజామాబాద్ జిల్లా నుంచి అంతర్జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత హైదరాబాద్ క్రికెటర్ అసోసియేషన్ తో పాటు నిజామాబాద్ క్రికెట్ అసోసియేషన్ పై ఉందనే విషయం పై చర్చ కొనసాగుతోంది. ఇక నూతనంగా ఏర్పడిన హెచ్సీఏ ఏం చేస్తుందో నిజామాబాద్ జిల్లా క్రికెట్ క్రీడాభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## కవిత కస్టడీ జూన్ 3వరకు పొడిగింపు



(మొదటి పేజీ తరువాయి)..

స్పెషల్ జడ్జ్ కావేరి బవేజా ఆసక్తి చూపలేదు. కవిత పాత్ర మినహా మిగతా నలుగురు నిందితుల పాత్ర వివరించాలని ఈడీ తరపు అడ్వకేట్లకు సూచించారు. దీంతో ప్రిన్స్‌కుమార్ పాత్రను న్యాయవాది హుస్సేన్ వివరిస్తూ 'ప్రిన్స్ కుమార్ చారియట్ మీడియా సంస్థలో ఉద్యోగిగా పనిచేశారు. రూ. 100 కోట్ల అక్రమ మళ్లింపులో ఆయన పాత్ర కూడా ఉంది. హవాలా ఆపరేటర్ ఆర్. క్రాంతి కుమార్ ద్వారా మూడు దశల్లో సుమారు రూ. 16 లక్షలు ( 6, 7, 3 లక్షలు) ప్రిన్స్ కుమార్ కి అందాయి.' అని వివరించారు. ఇందులో మూడు కరెన్సీ నోట్ల సీరియల్ నెంబర్లను టోకెన్ నెంబర్‌గా వాడి హవాలా మార్గంలో డబ్బులు తీసుకున్నాడని ఆరోపించారు. అందుకు సంబంధించి కాల్ రికార్డింగ్‌లు, కాల్ డేటా ఇతర ఆధారాలు సేకరించామన్నారు. హవాలా చెల్లింపుల కోసం ప్రిన్స్ కుమార్ మూడు మొబైల్ నెంబర్లు వాడినట్లు కోర్టుకు తెలిపారు. అయితే ఆ మూడు నెంబర్లు ఎవరి పేరు మీద ఉన్నాయని జడ్జ్ ప్రశ్నించారు. ఇందుకు కొంత సమయం ఇవ్వాలని ఈడీ న్యాయవాదులు కోరారు. మరోవైపు మరో నిందితుడు అర్వింద్ సింగ్ గోవాకు డబ్బులు మళ్లించడంలో కీలకంగా వ్యవహరించాడని కోర్టు దష్టికి తీసుకువచ్చారు. అయితే ఈ మూడు నెంబర్ల పై స్పష్టత ఇచ్చేందు కొంత పాస్ ఓవర్ సమయం ఇవ్వాలని కోరగా, ఇందుకు కోర్టు 15 నిమిషాల సమయం ఇచ్చింది. తిరిగి వాదనలు ప్రారంభం కాగానే సప్లమెంటరీ చార్జిషీట్‌లోని పలు అంశాలపై ఈడీ అధికారులను స్పెషల్ జడ్జ్ కావేరి బవేజా వివరణ కోరారు. ఈ విషయంలో ఈడీ సరైన సమాధానాలు అందించకపోవడంతో తాము కోరిన వివరాలతో నేడు (మంగళవారం) రావాలని, విచారణను మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేస్తున్నట్లు స్పష్టం చేశారు.

## ఈసెట్‌లో 95.86 శాతం ఉత్తీర్ణత

(మొదటి పేజీ తరువాయి)..

వారిలో 4,057 (98.21 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. సివిల్ ఇంజినీరింగ్‌కు 3,774 మంది దరఖాస్తు చేయగా, 3,609 మంది పరీక్షకు హాజరయ్యారు. వారిలో 3,496 (96.87 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. మెకానికల్ ఇంజినీరింగ్‌కు 3,469 మంది దరఖాస్తు చేస్తే, 3,340 మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. వారిలో 3,221 (96.44 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. అత్యల్పంగా బీఎస్సీ మ్యాథమెటిక్స్ కోర్సుకు 48 మంది దరఖాస్తు చేయగా, పది మంది పరీక్ష రాశారు. వందశాతం ఉత్తీర్ణత పొందారు. ఈ కార్యక్రమంలో ఓయూ వీసీ డి రవీందర్, ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్లు వి వెంకటరమణ, ఎస్‌కే మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, ఓయూ రిజిస్ట్రార్ లక్ష్మీనారాయణ, ఈసెట్ కన్వీనర్ పి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### రెండో వారంలో కౌన్సెలింగ్ షెడ్యూల్ : లింబాద్రి

రాష్ట్రంలో ఈసెట్ అభ్యర్థులకు 25,288 సీట్లు అందుబాటులో ఉంటాయని ఈ సందర్భంగా లింబాద్రి చెప్పారు. ఆయా కాలేజీల్లో ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరంలో భర్తీ కాకుండా మిగిలిపోయిన సీట్లు కూడా ఉన్నాయని వివరించారు. కన్వీనర్ కోటాలో 10,834 సీట్లున్నాయని అన్నారు. వచ్చేనెల రెండో వారంలో ఈసెట్ ప్రవేశాలకు కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను విడుదల చేస్తామన్నారు.




# పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

**ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు పటిష్ట చర్యలు చేపట్టాలి**

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి




పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ నోడల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాలు నందు అదనపు కలెక్టర్లు లోకల్ బాడీస్, రెవెన్యూ లెనిన్ వత్సల్ టొప్పో, డేవిడ్ లతో కలిసి సంబంధిత నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 4న నిర్వహించనున్న పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్ ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల వారి పోలింగ్ కేంద్రాల సంఖ్యను బట్టి ఓట్ల లెక్కింపు టేబుల్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఓట్ల లెక్కింపు సిబ్బందిని నియమించాలన్నారు. వారికి అవసరమైన శిక్షణ ఇవ్వాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపునకు టేబుల్స్ ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైన కంప్యూటర్లు, ప్రింటర్స్ వంటి మెటీరియల్ సిద్ధం చేయాలని మెటీరియల్ మేనేజ్మెంట్ నోడల్ అధికారికి సూచించారు. ఓట్ల లెక్కింపు హాళ్లలో బారికేడింగ్ పనులు చేపట్టాలని, సిబ్బంది పోలింగ్ ఏజెంట్లు కౌంటింగ్ హాల్ లోనికి ప్రవేశ మార్గాలు, సూచికల బోర్డ్ లు ఏర్పాటు చేయాలని, పాత్రికేయుల కొరకు మీడియా సెంటర్ లో అవసరమైన చర్యలు చేపట్టాలని, కౌంటింగ్ సిబ్బంది వాహనాల పార్కింగ్ కు స్థలాన్ని పరిశీలించాలని, అధికారుల మొబైల్ ఫోన్స్ డిపాజిట్ కౌంటర్ ఏర్పాటు చేయాలన్నారు.

మే.27 న జరగనున్న వరంగల్ -ఖమ్మం -నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉపఎన్నికల పోలింగ్ కు జిల్లాలోని 34,933 ఓటర్లకు గాను 36 పోలింగ్ స్టేషన్లలో అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని, సెక్టార్ అధికారులు ప్రతీ పోలింగ్ స్టేషన్ ను తనిఖీ చేయాలని ఏవైనా సమస్యలు ఉంటే త్వరగా పరిష్కరించాలని అన్నారు జిల్లాలో ఉన్న 58 బ్యాలెట్ బాక్స్ లను పోలింగ్ కు సిద్ధం చేయాలని, తొర్రూరు జెడ్.పి.హెచ్.ఎస్, మహబూబాబాద్ ఫాతీమా హైస్కూలు నందు ఏర్పాటు చేసే స్ట్రాంగ్ రూం, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీఓ లు ఎల్.అలివేలు, నరసింహారావు,డిప్యూటీ సీ.ఈ.ఓ నర్మద, మత్స్య శాఖ అధికారిణి నాగవాణి, డి.ఏ.ఓ హరిప్రసాద్, సి.పి.ఓ సుబ్బారావు, డి.డి.గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, ఏ.డి.సర్వే ల్యాడ్ అధికారినరసింహమూర్తి,ఎం.ఆర్.ఓ లు సైదులు, భగవాన్ రెడ్డి, ఎలక్షన్ సూపరింటెండెంట్ పవన్ కుమార్,మాస్టర్ ట్రైనర్స్ రాములు, ప్రవీణ్, ఎన్నికల విభాగం సిబ్బంది గణేష్ , సందీప్, రంజిత్ పాల్గొన్నారు.

## జూన్ 8న చేప ప్రసాదం పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో హైదరాబాద్ కేంద్రంగా లక్షలాది మంది ఆస్తమా రోగులకు ప్రతి ఏడాది మృగశిర కార్తీ ప్రవేశించే రోజున ఉచితంగా అందించే చేప ప్రసాదం పంపిణీని ఈ ఏడాది జూన్ 8న పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని బత్తిని మృగశిర ట్రస్టు ప్రతినిధులు, బత్తిని గౌడ్ కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఈ సంవత్సరం మృగశిర కార్తీ జూన్ 8 శనివారం ఉదయం 11 గంటలకు ప్రవేశిస్తుందని, ఆ రోజునే చేప ప్రసాదం పంపిణి ప్రారంభిస్తామని తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో బత్తిని అమర్నాథ్ గౌడ్, కుటుంబ సభ్యులు శివ శంకర్ గౌడ్, గౌరీ శంకర గౌడ్, శివ శేఖర్ గౌడ్, సంతోష గౌడ్, మౌళి గౌడ్, రోషన్ గౌడ్ చేప ప్రసాదం పంపిణీకి సంబంధించిన ఏర్పాట్లను వివరించారు. జూన్ 8 ఉదయం 11 నుంచి మరునాడు ఉదయం 11 వరకు నాంపల్లి ఎగ్జిబిషన్స్ గ్రౌండ్‌లో చేప ప్రసాదం పంపిణీ జరుగుతుందని తెలిపారు. అమర్నాథ్ గౌడ్ మాట్లాడుతూ దాదాపు రెండు శతాబ్దాలుగా తమ కుటుంబం ఆస్తమా, ఉబ్బసం, దమ్ము, దగ్గు వంటి శ్వాస సంబంధ వ్యాధుల నివారణకు మృగశిర కార్తీ ప్రవేశించిన ఘడియల్లో ఓ పదార్థాన్ని చేప ద్వారా రోగి నోట్లో వేస్తామని అన్నారు. వ్యాధి తీవ్రతను బట్టి రోగి నాలుగు నుంచి ఐదు సంవత్సరాలు ఈ ప్రసాదం తీసుకుంటే పూర్తిగా రోగం తగ్గుతుందని స్పష్టం చేశారు. చేప ప్రసాదం పంపిణీకి ముందు పూజాకార్యక్రమాల అనంతరం జూన్ 7న దూద్‌బౌలిలో దీనిని తయారు చేస్తామని అమర్‌నాథ్ గౌడ్ వివరించారు. ఈ సేవను తమ కుటుంబ పెద్దలకు 190 సంవత్సరాల క్రితం ఓ మునీశ్వరుడు బోధించారని, అప్పటి నుంచి నిస్వార్ధంగా, ఉచితంగా లక్షలాది మంది శ్వాస సంబంధిత రోగులకు తరతరాలుగా అందిస్తున్నామని అన్నారు. తాము ప్రతి ఏడాది చేస్తున్న ఈ సేవకు ఇప్పటి వరకూ గత ప్రభుత్వాలన్నీ పూర్తి సహకారాన్ని అందిస్తూ, అన్ని ప్రభుత్వ శాఖలు బాధ్యతగా ఏర్పాట్లు చేస్తూ వస్తున్నారని అమర్నాథ గౌడ్ అన్నారు. ఈ ఏడాది కూడా నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సంబంధిత ఇతర మంత్రులను ఆయా పనులకు సంబంధించిన అనుమతికి ఏర్పాట్లను చేయవలసిందిగా కోరామని అన్నారు.

# ఐదో దశలో 57.38% పోలింగ్

న్యూఢిల్లీ: ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలలోని 49 లోక్‌సభ నియోజకవర్గాలలో సోమవారం జరిగిన ఎన్నికలలో 57 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. పశ్చిమ బెంగాల్‌లోని కొన్ని చోట్ల చెదరుమదురు సంఘటనలు జరుగగా, బెంగాల్‌తోపాటు పొరుగున ఉన్న ఒడిశాలోని కొన్ని పోలింగ్ కేంద్రాలలో ఇవిఎంలు మొరాయించాయి. మహారాష్ట్రలో అత్యల్పంగా 48.88 శాతం ఓటింగ్ నమోదు కాగా పశ్చిమ బెంగాల్‌లో అత్యధికంగా 73 శాతం ఓటింగ్ నమోదైంది. బీహార్‌లో 52.55 శాతం, జమ్మూ కశ్మీరులో 54.21 శాతం, జారండ్‌లో 63 శాతం, ఒడిశాలో 60.72 శాతం, ఉత్తర్ ప్రదేశ్‌లో 57.43 శాతం, లడఖ్‌లో 67.15 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. సాయంత్ర 7 గంటల వరకు లభించిన వివరాల ప్రకారం 57.38 శాతం పోలింగ్ జరిగినట్లు అంచనా వేస్తున్నట్లు ఎన్నికల కమిషన్ తెలిపింది. గడచిన నాలుగు దశాబ్దాలలో అత్యధికంగా మొట్టమొదటిసారి జమ్మూ కశ్మీరులోని బారాముల్లా లోక్‌సభ నియోజకవర్గంలో 54 శాతానికి పైగా ఓటర్లు ఓటింగ్‌లో పాల్గొన్నారు. చివరిసారి 1984లో 58.84 శాతం ఓటింగ్ నమోదైంది. పశ్చిమ బెంగాల్‌లోని ఏడు పార్లమెంటరీ నియోజకవర్గాలలో హింసాత్మక సంఘటనలు చోటు చేసుకున్నాయి. బార్‌పోర్, బొంగావ్, ఆరంబాగ్ స్థానాల పరిధిలోని వివిధ ప్రాంతాలలో టిఎంసి, బిజెపి కార్యకర్తల మధ్య ఘర్షణలు చెలరేగాయి. ఇవిఎంలు పనిచేయకపోవడం, పోలింగ్ కేంద్రాలలోకి ఏజెంట్లు రాకుండా అడ్డుకోవడం వంటి ఆరోపణలతో వివిధ రాజకీయ పార్టీల నుంచి 1.036 ఫిర్యాదులు అందాయని ఎన్నికల కమిషన్ తెలిపింది. హుగ్లీ నియోజకవర్గంలో టిఎంసి ఎమ్మెల్యే షిమా పాత్ర నాయకత్వంలో టిఎంసి కార్యకర్తల నుంచి బిజెపి సిట్టింగ్ ఎంపి, పార్టీ అభ్యర్థి లాకెట్ చటర్జీ నిరసలు ఎదుర్కొన్నారు. రెండు వర్గాల మధ్య ఘర్షణను నివారించడానికి భారీ సంఖ్యలో కేంద్ర బలగాలు అక్కడకు చేరుకున్నాయి. హౌరా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో కూడా హింసాత్మక ఘటనలు జరిగినట్లు తెలుస్తోంది. బొగావ్ నియోజకవర్గంలోని గయేష్‌పూర్ ప్రాంతంలో స్థానిక బిజెపి నాయకుడు సుబీర్ బిశ్వాస్‌ను టిఎంసి కార్యకర్తలు పోలింగ్ కేంద్రంలో చితకబాదారు. గాయపడిన బిశ్వాస్‌ను ఆసుపత్రికి తరలించారు. హుగ్లీలోని కొన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్న బిజెపి కార్యకర్తలకు కేంద్ర బలగాలు సహకరిస్తున్నాయని ఆరోపిస్తూ టిఎంసి కార్యకర్తలు కొన్ని ప్రాంతాలలో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఉత్తర్ ప్రదేశ్‌లోని రాబీ బ్లాక్ పరిధిలోని ఖరా గ్రామంలో ఇవిఎం పనిచేయలేదని, మూడు పోలింగ్ కేంద్రాలలో ప్రజలు ఓటు వేయకుండా బిజెపి కార్యకర్తలు అడ్డుకున్నారని కాంగ్రెస్ ఆరోపించింది. రాయబరేలిలోని సరేనికి చెందిన రసూల్‌పూర్‌లో ని ఐవ నంబర్ బూత్‌ను ఉదయం 8 గంటల నుంచి మూసివేశారని, ఓట ర్లు తిరుగుముఖం పడుతున్నారని యుపి పిసిసి ఎక్స్



వేదికగా తెలిపింది. 400కి పైగా సీట్లు సాధించడమంటే ఇదేనని పేర్కొంటూ బిజెపిపై విమర్శలు గుప్పించింది. మంకాపూర్ ప్రాంతంలోని 180, 181 పోలింగ్ బూ త్‌లలో ఓటింగ్ సక్రమంగా జరగడం లేదని సమాజ్‌వాది పార్టీ అభ్యర్థి ఇసి కి ఫిర్యాదు చేశారు. కౌశంబి పరిధిలోని హిసంపూర్ మధో గ్రామంలో గ్రా మస్తులు ఓటింగ్‌ను బహిష్కరించినట్లు వార్తలు అందాయి. మహారాష్ట్రలోని అనేక పోలింగ్ కేంద్రాల వెలుపల ఓటర్లకు సౌకర్యాలు కల్పించడంలో అనేక ఫిర్యాదులు వస్తున్నాయని శివసేన(యుబిటి) నాయకుడు ఆదిత్య థాక్రే తెలిపారు. ముంబైలోని భండూప్ వద్ద పోలింగ్ కేంద్రాలలో శివసేన (యుబిటి) నాయకులు సంజయ్ రౌత్, సునీల్ రౌత్ అక్రమాలకు పాల్పడుతున్నట్లు బిజెపి నాయకుడు కిరీట్ సోమయ్య ఆరోపించారు. ఒడిశాలోని కొన్ని చోట్ల ఇవిఎంలు మొరాయించినట్లు ఫిర్యాదులు అందాయి. కాగా. ఇప్పటివరకు జరిగిన ఐదు దశల ఎన్నికలలో 23 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలోని 379 సీట్లకు పోలింగ్ పూర్తయింది.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066